

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 21 సెప్టెంబర్ 2025

పేజీలు 15


## గార్లదిన్నె మండలంలో

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత , పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచి "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ " తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు.శనివారం ఉదయం గార్లదిన్నె మండల కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన మానవహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రతిజ్ఞ ద్వారా చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం ప్రతి గ్రామం, మున్సిపాలిటీ ప్రతి వార్డు లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే ప్రతి



ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచి "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ "తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదివరకే జిల్లాలోని అన్ని మండలాలకు సుమారు రెండు లక్షల 43 వేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని అందువల్ల సామాజిక బాధ్యతగా మొక్కలను విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఈ నెల థీమ్ లో భాగంగా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలతో పాటు తాను భాగస్వాములు కావడం తనకెంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ వాతావరణం బాగుంటుందన్నారు.అనంతరం మొక్కల పంపిణీ, గ్రామపంచాయతీలో చేసే పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్స్ లను పంపిణీ చేశారు. అలాగే అర్హులైన లబ్దిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు గార్లదిన్నె పంచాయతీ పరిధి లోని జంబులదిన్నె

మిగతా 2లో

## రేపటి నుంచి పెన్నహోబిలంలో

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### సోమవారం ఆదిలక్ష్మి రూపంలో ఉద్భవలక్ష్మి అమ్మవారు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పెన్నహోబి లంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి శరన్న వరాత్రి ఉత్సవాలు 2025 సెప్టెంబర్ 22 నుంచి 2025 అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఈవో సి ఎన్ తిరుమలరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలా జీ చార్యులు తెలిపారు.



శనివారం నవరాత్రుల్లో ఉద్భవలక్ష్మి అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చే అలంకరణ వివరాలను అర్చకులు వెల్లడించారు. సోమవారం ( రేపు ) ఉద్భవలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నట్లు తెలిపారు 23వ తేదీ మంగళవారం గజలక్ష్మి రూపంలో, 24వ తేదీ బుధవారం ధాన్య లక్ష్మి రూపంలో, 25వ తేదీ గురువారం సౌభాగ్య లక్ష్మి రూపంలో, 26వ తేదీ శుక్రవారం ధనలక్ష్మి రూపంలో, 27వ తేదీ శనివారం సంతానలక్ష్మి అలంకారంలో, 28వ తేదీ ఆదివారం మహాలక్ష్మి రూపంలో, 29వ తేదీ సోమవారం విద్యాలక్ష్మి రూపంలో, 30వ తేదీ మంగళవారం ధైర్యలక్ష్మి రూపంలో, అక్టోబర్ 1వ తేదీ బుధవారం వీరలక్ష్మి అలంకారంలో, 2వ తేదీ గురువారం విజయలక్ష్మి రూపంలో ఉద్భవలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి ఆశీర్వచనం పొందాలని ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు తెలిపారు.

## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శనివారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన జేఎస్పి కే బాల చెన్నయ్య, జి శివప్రసాద్, కే రమేష్, కాంగ్రెస్ కరీం ఖరీఫ్ బిజెపి ఓబులేసు కోదండ రాములు టిడిపి గౌడు మోహన పాల్గొన్నారు.



## కార్ల షోరూంలో భారీ మోసం.. కోట్ల రూపాయలు బాధితులకు ఎగనామం!

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కార్ షోరూమ్ లో, షోరూ మ్ యజమానులు తండ్రి కొడుకులు ఇద్దరు కార్లు బుక్ చేసుకోవడం డబ్బులు తీసుకోవడం వారికి కార్ల ఇవ్వకుండా ఎగనామం పెట్టడం, వీరు అలవాటుగా చేసుకున్నారు. ఎంతమంది వచ్చినా వారితో మాయ



మాటలు చెప్పి నమ్మించి డబ్బులు తీసుకుని కారులు మాత్రం ఇవ్వకుండా, వస్తున్నాయని తొందర్లో కార్లు డెలివరీ ఇస్తామని రూ.లక్షలు లక్షలు తీసుకొని ప్రజలకు మోసం చేస్తున్నారు. వీరి మోసాలు ఎక్కువ కావడంతో సిఐ వెంకటేశ్వర్లు లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు ఎందరు కార్ల యజమానులకు మోసం చేశారు ఎంత డబ్బులు కాజేశారు అనేదానిపై లోతుగా దర్యాప్తు చేపట్టారు వెంకటేశ్వర్లు.

## నానో ఎరువుల వాడకం దిశగా

# రైతులను సన్నద్ధం చేయండి

### ఫర్టిలైజర్స్ నిర్వాహకుల సమావేశంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: భూసారాన్ని సమస్యలు సృష్టించే యూరియా వాడకాన్ని తగ్గించి నానో ఎరువుల వాడకం దిశగా రైతులను సన్నద్ధం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వ్యవసాయాధికారులు, ఫర్టిలైజర్ షాపు యజమానులకు సూచించారు. పట్టణంలోని డ్వామా కార్యాలయ సమావేశ భవనంలో





వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. పద్మజ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన ఐదు మండలాల ఎరువుల దుకాణాదారుల సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో యూరియా వాడకం భారీగా పెరిగిందన్నారు. రైతులు అవసరానికి మించి యూరియాను వినియోగిస్తున్నారని తెలిపారు. యూరియాను అధికంగా వాడడం వల్ల దిగుబడి పెరగదని, భూసార సమస్యలు ఏర్పడతాయని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారని గుర్తు చేశారు. అయినా రైతులు మాత్రం వినియోగాన్ని పెంచుకోవడంతో యూరియా సమస్య జటిలమవుతుందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో 7,150 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని వ్యవసాయాధికారులు ప్రతిపాదించారన్నారు. ఇప్పటి వరకు 6,258 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందన్నారు. ఇంకా 892 మెట్రిక్ టన్నుల యూరియా వస్తే కోటా పూర్తి అవుతుందన్నారు. అయినప్పటికీ రైతులు యూరియా

మిగతా 2లో

## కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వినతి



గార్లదిన్నె మేజర్ న్యూస్: శింగనమల నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నియోజవర్గ రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. జల్ జీవన్ మెషీన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు పంచాయితీ రాజ్ శాఖ తరపున అనుమతులు ఇవ్వాలని కోరగా.. విషయాలన్నీ విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్ నిరసన



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట శనివారం డాక్యుమెంట్ రైటర్లు పెన్డౌన్ చేస్తూ నిరసన చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం అమలు చేసిన 2.0 ఓటిపి విధానాన్ని సవరించాలని ఆందోళన చేశారు. 2.0 వలన ప్రజలు దస్తవేజు రైటర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇటీవల ఓటిపి లతో జరుగుతున్న మోసాల వల్ల ఓటిపి చెప్పాలంటే ప్రజలు భయపడుతున్నారని వాటిని సరిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరుతూ రెండవ రోజు పెన్ డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు డాక్యుమెంట్ రైటర్లు తెలిపారు.

## టీడీపీ కార్యకర్త ఖలీద్‌కు ఆర్థికసాయం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నాడు. బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీడీపీ కార్యకర్త ఖలీద్ కు వైద్యఖర్చుల నిమ్మితం రూ.10,000 అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోలె అక్కులప్ప, వడ్డే సుంకన్న, పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్!! మా గ్రామ రోడ్డు సమస్యను పరిష్కరించండి..



గార్లదిన్నె మేజర్ న్యూస్: శనివారం గార్లదిన్నెలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల క్రిష్ణయ్యతో పాటు గ్రామస్థులు కలెక్టర్ను కలిశారు. గార్లదిన్నె నుంచి మర్తాడు, కోటంక గ్రామాలకు వెళ్ళే ప్రధాన రహదారి అడుగు గుంతలా పూర్తిగా గుం తలమయమైందన్నారు. వర్షం వస్తే గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైన స్పందించి మర్తాడుకు రోడ్డు మంజురు చేయాలని వినతి పత్రాన్ని అందచేశారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి

నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడ మండల నోడల్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప శనివారం స్వచ్ఛఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమానికి హాజరయ్యారు. మండల కేంద్రంలోని గురుకుల ఆశ్రమ పాఠశాల నందు పాల్గొని, స్వచ్ఛత కార్యక్రమం పై విద్యార్థులకు వివరించారు. పరిసరాలు పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. అనంతరం మొక్కల నాటే కార్య క్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె.వేమ నారాయణ, ఆశ్రమం గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నానో ఎరువుల వాడకం దిశగా రైతులను సన్నద్ధం చేయండి

**మొదటి పేజీ తరువాయి**

కోసం. ఎగబడడం, ఆందోళనలకు దిగడం చాలా బాధ కలిగిస్తుందన్నారు. ఈ డిమాండ్ కు కారణాలు అధిక వర్షాలు కురవడంతో పంటల సాగు పెరగడం, మోతాదుకు మించి వినియోగించడం, రబీ సీజన్ లో వస్తుందో రాదో అనే సంశయంతో ఇప్పుడే కొని స్టాకు పెట్టుకోవడం వల్ల యూరియా కొరత ఏర్పడడానికి కారణాలుగా తెలుస్తోందన్నారు. నిరంతరం రైతులతో సత్సంబంధాలు ఉన్న ఫర్టిలైజర్ షాపు యజమానులు, వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించడం ద్వారా సమస్య ఉత్పన్నం కాకుండా ఉంటుందన్నారు. ఏడీఏ పద్మజ మాట్లాడుతూ నియోజక వర్గంలో సాధారణ వ్యవసాయభూములు 66,419 హెక్టార్లు ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ లో 63,138 హెక్టార్లలో రైతులు వివిధ పంటలు సాగుచేసినట్లు తెలిపారు. ఇందుకోసం రైతులకు వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 1,717 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల ద్వారా 2,651 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్స్ ద్వారా 1,830 మెట్రిక్ టన్నులు మొత్తం 6,258.3 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో రాయదుర్గం, గుమ్మగట్ట, కణేకల్లు, బొమ్మనహాళ్ ఏఓలు అహమ్మద్ భాష నిర్మల్ కుమార్, జగదీష్, సాయికుమార్ తో పాటు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

## గార్లదిన్నె మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**మొదటి పేజీ తరువాయి**

గ్రామానికి చెందిన రైతు శ్రీ అనంతగిరిరెడ్డి పండ్లతోటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సాగు చేసిన మామిడి తోటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే సాగు వివరాలను ఆరా తీశారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా జమ్మలదిన్నె కొట్టాల గ్రామానికి చెందిన గోసుల ఆదినారాయణ నిర్మించుకున్న గోకులం షెడ్డును అందులో రైతు పెంచుకుంటున్న ఎనుములు పొట్టేళ్ల ఫారాన్ని పరిశీలించారు.ఫారంపాండు ను ఏమేరకు రైతులు భూగర్భ జలాలు ఏ విధంగా వినియోగించుకుంటున్నారన్న అంశాలను వారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షపాత నీరు నిల్వ ఉంచడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని గ్రామస్తులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పశువుల షెడ్ నిర్మాణంపై సమీక్ష చేసి పశువుల సంరక్షణకు పశు గూడెం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శాశ్వత మేత పొదల పెంపకం పశువులకు సంవత్సరకాలం పశువులకు మేత అందుబాటు తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం కంపోస్ట్ పిట్ భూమి పూజ చేసి సేంద్రియ ఎరువుల తయారీ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ ముంటి మడుగు శ్రీనివాస్ రెడ్డి జడ్పీ సీఈవో శివశంకర్, డ్వామా పి.డి .సలీం బాషా, గుంతకల్లు ఆర్ డి ఓ కేశవ నాయుడు, ఎంపీడీవో యోగానందరెడ్డి తహసిల్దార్ ఈరమ్మ, ఏవో సోమశేఖర్ , అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య , మండల కన్వీనర్ పాండు, గేట్ కృష్ణారెడ్డి మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో "గ్రీన్ ఆంధ్ర"



పెనుకొండ మేజర్ న్యూస్: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెనుకొండ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , అధ్యాపకులు ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా. కె. జయప్ప ఆధ్వర్యంలో ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రీన్ ఆంధ్ర థీమ్‌తో విజయవంతంగా నిర్వహించారు.ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు కలిసి కొండాపురం రోడ్డులోని ఆంజనేయ స్వామి కొండపై మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా. జయప్ప ప్రసంగిస్తూ పట్టణాలలో ఇంటి పైకప్పుపై మొక్కలు పెంచు విధానము మరియు హోమ్ కంపోస్టింగ్ విధానం పై అవగాహన కల్పించారు. విద్యార్థి విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై గ్రీన్ ఆంధ్ర లక్ష్య సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ప్రతాప్, డా. కాంతారావు, అధ్యాపకులు హరీశ్ బాబు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్: శనివారం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలా డింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ఆకు పూజ, పండితుల మంత్రాల ఉచ్చరణ. ధూప దీప నైవేద్యాల సమర్పించారు. అనంతరం భక్తాదులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తాదులు విచ్చేసి మొక్కుబడులు చెల్లించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అభివృద్ధి, అన్నదానం కొరకు దాతలు విరాళాలు అందజే శారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి.

## హరితాంధ్రప్రదేశ్ టిడిపి లక్ష్యం

### ప్రకృతి సంరక్షణ మనందరి బాధ్యత

ఆత్మకూరు మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండల కేంద్రంలో మండల శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ మండల కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ, హరితాంధ్రప్రదేశ్ స్థాపన మన అందరి లక్ష్యం కావాలని, ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సామాజిక బాధ్యత వహించి, మానవ జీవితాలు మనగడం కోసం పాటుపడాలని , చెట్లు నాటి కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా టిడిపి నాయకులు పలు రకాల చెట్లు నాటారు. నాటిన ప్రతి చెట్టు పదిలంగా పెరిగేలా చూసుకుంటే అది మనందరినీ అనేక రకాలుగా కాపాడుతుందని పేర్కొన్నారు.అందుకే వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు ఆనాడే అన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ప్రభుత్వ కార్యాలయం ప్రాంగణంలో ప్రతి ఒక్కరు ఒక్క మొక్క ను నాటాలని, ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల రాష్ట్ర కార్పొరేషన్కం డైరెక్టర్ద నారాయణస్వామి, హిందూపురంపార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ బాబు, దాసు అక్కులన్న, ఆదెప్ప,ఏపీవో వెంకటనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మయ్య ఉపాధి హామీ హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ. 3లక్షల విలువ చేసే మేకలు చోరీ

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని కణేకల్లు రోడ్డు, రైల్వే లైను పక్కన ఇంటి ముందు దొడ్డిలో ఉంచిన రూ.3 లక్షల విలువ చేసే 25 మేకలు, 1 పొట్టేలు, 3 మేక పిల్లలు మొత్తం 29 మూగజీవాలు శుక్రవారం రాత్రి చోరీ అయినట్లు మేకల పెంపకం దారు నాయకుల జయలక్ష్మి తెలిపారు. ఇంటి ముంగిట ఉన్న దొడ్డిలో మేకలు వదిలి, గేటు వేసి భద్రపరచి నిత్యం లాగానే ఇంట్లో నిద్రపోయినట్లు ఆమె తెలిపారు. చిన్నపాటు శబ్దం వచ్చినా అప్రమత్తంగా ఉండేవారమన్నారు. అలాంటిది శనివారం ఉదయం లేచి చూసే సరికి దొడ్డిలో ఉంచిన మేకలు కనిపించలేదన్నారు. రాత్రి పూట కూడా ఎలాంటి శబ్దం రాలేదన్నారు. గత ఐదేళ్లుగా మేకల పెంపకంతో జీవనం సాగించేవారమని, మొత్తం చోరీ కావడంతో ఆర్థికంగా కోలుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితురాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# రైల్వే శాఖ సహాయ మంత్రిని కలసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**తిరుపతి ట్రైన్ ను పెద్దపల్లి వరకు నడపండి - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను ఎమ్మెల్యే సురేంద్రబాబు శనివారం బెంగళూరు సహాయ మంత్రి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతంలో నడిచే ఒకే ఒక్క ట్రైన్ తిరుపతి నుండి ప్రస్తుతం కదిరిదేవరపల్లి వరకు రైల్వే శాఖ నడుపుతున్నారని సోమన్నకు ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా తిరుపతి ట్రైన్ ను పెద్దపల్లి వరకు ట్రాక్ పనులు పూర్తి అయ్యాయని తిరుపతి నుండి పెద్దపల్లి వరకు వచ్చేటట్లు చూడాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సామాన్య ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పెద్దపల్లి వరకు ట్రైన్ నడపాలని మంత్రిని కోరగా, ఎమ్మెల్యే సురేంద్రబాబుకు రైల్వే శాఖ మంత్రి సానుకూలాంగా స్పందించి త్వరలో పెద్దపల్లి వరకు తిరుపతి ట్రైన్ నడుపుతామని ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రాణ స్నేహితులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## శ్రీ మంజునాథ ఆలయంలో మాస శివరాత్రి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా శని వారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహిం చారు. మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు ఉదయం నుంచి అభిషేకాలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమల అనంతరం వచ్చిన భక్తులకు దేవాలయం వారు అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రమములు నిర్వహించారు. కీర్తి శేషులు నల్లప్ప కుమారుడు డ్రైవర్ తిప్పేరుద్ర పదివేల రూపాయలతో 100 స్టీల్ ప్లేట్లు, 100 స్టీల్ గ్లాసులు దేవాలయం వితరణ ఇవ్వడం జరిగింది.

## మొక్కలు నాటుదాం..

# పర్యావరణాన్ని కాపాడుదాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అందరి బాధ్యత అని మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యాక్రమంలో భాగంగా మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా అధ్వర్యంలో మార్కెట్ యార్డులోని టిడిపి మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనం పెంపొందించాలన్నారు. గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కు తోడ్పాటు ఇవ్వాలన్నారు. మొక్కలు నాటి చెట్లు పెంచితే పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ప్రకృతికి సహజ సిద్దంగా ఉండే విధంగా మొక్కలు నాటాలన్నారు. అంతేకాకుండా మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ చరత్ చంద్ర, మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్‌కు నివాళి

**- టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ**

**-అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటాది - ధర్మ తేజ**

**కంబదూరు, మేజర్ న్యూస్ :** టిడిపి మాజీ సర్పంచ్ చిన్న ముత్యాల రెడ్డి మృతి దేహానికి టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ ఘన నివాళులర్పించారు. మండల పరిధిలోని చెన్నె పల్లి కి చెందిన మాజీ సీనియర్ టిడిపి నాయకులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు ధర్మ తేజ వల్ల స్వగ్రామానికి నాయకులతో ముత్యాల రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ధర్మ తేజ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుండి పార్టీలో శక్తివంచనీయ లేకుండా పార్టీ కోసం కృషి చేశారని, ముత్యాల రెడ్డి మరణం పార్టీకి తీరనిలోటని, ముత్యాల రెడ్డి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, మేము అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులకు ధర్మ తేజ భరోసానిచ్చారు. అనంతరం ముత్యాల రెడ్డి ఆత్మ శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.



## తపాలా శాఖ అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**కంబదూర్, మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కంబదూరు గ్రామంలో తపాలా డిపార్ట్మెంట్ తరుపున స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే పోస్టల్ డిపార్ట్మెంట్ గ్రామీణ తపాల భీమా గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పోస్టల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు మెయిల్ ఓవర్స్ మల్లికార్జున, అనంతపురం నుండి నవనీత, సాయి కంబదూరు పోస్టుమాస్టర్ రవికుమార్, మల్లేష్, సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## 'స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్"

## రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" మరియు 8వ రాష్ట్ర పోషణ మాస కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఐ సి డి సి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం కోసం ఆరోగ్యం మెరుగు పరిచి వైద్య సేవలు అందించడం కోసం, క్యాన్సర్ ను నివారించడానికి, మహిళా ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అని డాక్టర్ తెలియజేశారు. మహిళలకు రక్తహీనత పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు, పిల్లలకు టీకాలు వేయడం జరిగింది. మహిళలు కౌమార దశలో ఉన్న బాలికలకు పరిశుభ్రత పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. టెలి మెడిసిన్ పై సౌకర్యాలు, రక్త పోటు, రక్తంలో చక్కెర, దంత పరీక్షలు, బాల్యంలో శిశువు ఆహారపు అలవాట్లు, ముఖ్యంగా ఈ క్యాంపస్ లో తల్లి శిశు రక్షణ, ఎం సి పి కార్డ్ మాతృత్వ యోజన నమోదు, ఆయుష్మాన్ వందన కార్డు ఏ బి హెచ్ ఎ కార్డు గురించి తెలియజేయడం జరిగింది కాలువపల్లి గ్రామంలో 182 మందికి, వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్, వైద్య సిబ్బంది వెంకటరమణ, సరోజమ్మ, సుభాన్, వాణి, భార్గవి, వరలక్ష్మి, రాధమ్మ, పార్వతి, అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గంలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాలలో సెప్టెంబర్ నెల అంశం అయిన గ్రీన్ ఏపిలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి, మొక్కల వల్ల పర్యావరణాన్ని కలిగే మేలు గురించి విద్యార్థులకు వివరించి, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, తదనంతరం ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శేషయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం, వాటిని కాపాడడం, వాటి వల్ల పర్యావరణానికి కలిగే మేలు గురించి ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం మీ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు కొనంకి శ్రీధర్, కె. రవిశంకర్, అధ్యాపకులు షౌకత్ అలీ, మౌనిక సాయి, చాముండేశ్వరి, చిట్టి బాబు, సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ అలీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఐటిఐలో స్నాతకోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ 2025 ఏడాదిలో ఉత్తీర్ణత సాధించిన శిక్షణార్థులు తమ నైపుణ్యంతో భవిష్యత్తును తీర్చిదిద్దు కోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ డిజె బి రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. శనివారం ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో స్నాతకోత్సవం నిర్వహించారు. స్నాతకోత్సవానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశ్రఫ్ అలీ ముఖ్య అతిథిగా హాజరుకాగా, విశిష్ట అతిథిగా హొండా షోరూం మేనేజర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఐటిఐ ట్రేడ్ లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన శిక్షణార్థులకు పథకాలు, ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది మెహబూబీ, దుర్గాప్రసాద్, తిరుపతయ్య, రవికుమార్, విజయ్ కుమార్, శ్రీనివాసులు, రామాంజనేయులు, చంద్రశేఖర్, శ్రీ రేఖ పాల్గొన్నారు.



## తగ్గుపర్తిలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర"

**పాల్గొన్న అధికారులు నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛా ధ్ర కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొని సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం నాయకులు అధికారులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛా ద్రా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని స్వర్ణాంధ్ర స్వచ్ఛా%శీ%ద్రా పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దబ్బర మౌనిక, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీ ఓ మురళి కృష్ణ, పంచాయతీ సెక్రెటరీ వర్ధశంకర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకటే నాయుడు, మహిళా సంఘాల సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం.. ఆనందం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారంతోనే ఆరోగ్యం ఆనందం లభిస్తాయని, ప్రతి ఒక్కరు పౌష్టికాహారంతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులు కోరారు. పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ప్రతి ఒక్కరూ నూనె చక్కెర వాడకం పూర్తిగా తగ్గించాలని అప్పుడే ఆరోగ్యం బాగుంటుందని . ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాజాకుల్లయమ్మ, శైలజ రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభ ఇంజినీర్‌గా ఆచార్య శోభ బిందు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇంజినీర్స్ డే పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ప్రతిభ ఇంజినీర్ గా జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యా లయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల సివిల్ఈ విభాగం అధ్యాపకురాలు, డైరెక్టర్ ఫ్యూచర్ స్కిల్ డెవలప్ మెంట్, ఇంకుబేషన్ సెంటర్ ఆచార్య సి. శోభా బిందు కి 58 వ ఇంజినీర్స్ డే సందర్భంగా విజయవాడ డాక్టర్ కే.ఎల్.రావు భవన్ లో ఉత్తమ ఇంజినీర్స్ అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా ఐఈఐ ఏపిఎస్సి చైర్మెన్ ఆచార్య ఎం.ఎల్.ఎస్. దేవకుమార్ మాట్లాడుతూ.. ఇంజినీర్ అనే పదానికి వన్నె తెచ్చిన సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జేఎన్టీయూఏ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకురాలు ఆచార్య సి. శోభా బిందు కి "డిస్టింగుషెడ్ ఉమెన్ ఇంజనీర్ అవార్డు 2025 ప్రతిభ అవార్డు రావడం మన కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. భారత రత్న సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్యఇంజినీర్ గా దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు పొందిన ఆచార్య సి శోభా బిందు ని జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, జేఎన్టీయూఏ కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## మొక్కల పెంపకంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### - రాచానుపల్లి సింగిల్ విండో అధ్యక్షులు పాము రాయి రఘు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మకంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు రావడానికి ప్రజలందరూ కూడా మొక్కలు పెంపకంలో భాగస్వాములు కావాలని రాచానుపల్లి సింగల్ విండో అధ్యక్షులు పాము రాయి రఘు పిలుపునిచ్చారు. శనివారం ఆయన రాచానుపల్లి సింగిల్ విండో కార్యాలయం వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత, స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్రకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం తోపాటు... వాటిని పెంచి... పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఈవో శ్రీనివాసులు, డైరెక్టర్లు చెన్నంపల్లి శ్రీనివాసులు, కొడిమి నరసింహులు పాల్గొన్నారు.

## రథం నిర్మాణానికి ఆలూరు రూ.25 వేలు విరాళం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:మండల పరిధిలోని అమ్మవారిపేట గ్రామంలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ రాముల వారి రథ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేట్ అడ్మిన్ హెడ్ , ఎన్నారై వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి రూ.25 వేల విరాళం అందజేశారు. గ్రామ పెద్దలకు స్వయంగా విరాళాన్ని అందజేసిన ఆయన, రాబోయే రథోత్సవం విజయవంతంగా, ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలూరు సాంబ శివారెడ్డి చేసిన సేవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు రమణారెడ్డి, ఆలూరు సుబ్బరాయుడు, శేషగిరి, సుబ్బరాయుడు, వెంకట రాముడు, పాలగిరి వినోద్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురికి నీరు పోస్తే కఠిన చర్యలు : ఎంపీడీవో




తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కుమ్మర పేట నుంచి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు రోడ్ల పైన ఇంటి యజమానులు, దుకాణదారులు, హోటల్ వారు ఇష్టానుసారంగా మురుగు నీరు పోయడం, రోడ్ల పైన బట్టలు ఉతికిన నీటిని పదేయడం, హోటల్ పరిశుభ్రత చేసిన నీటిని వేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలప్ప హెచ్చరించారు. శనివారం మండల స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పోలప్ప మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని రోడ్లో పైన ఇష్టానుసారంగా నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు సోకే అవ కాశం ఉందన్నారు. ఎవరైతే నిబంధనలకు విరుద్ధంగా దుకాణ దారులు, హోటల్ వారు ఇకపై మురుగునీరు రోడ్డుపై వేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహశీల్దార్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాటిస్తున్న వారి పైన కఠినచరులు తప్పవని సూచించారు. ఎవరైనా రోడ్ల పైన తమకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రవణప్ప నాయుడు మాట్లాడుతూ ఇంటి యజమానులు కొంతమంది బట్టలు ఉతికి రోడ్డుకు నీటిని అడ్డంగా వేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏఎస్ఐ గుర్రప్ప మాట్లాడుతూ ముఖ్యంగా హోటల్ వారు హోటల్ ను పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రత చేసిన నీటిని ఊరికి దూరంగా వేయాలన్నారు.. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్జీమర్స్‌పై అవగాహన పెంపొందిద్దాం..

## నేడు ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం

### - ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్



**అనంతపురం మేజర్ న్యూస్ బ్యూరో :** అల్జీమర్స్ ఒక సామాజిక సమస్య. దాని గురించి మాట్లాడదాం. అవగాహన పెంచుకుందాం. అల్జీమర్స్ వ్యాధిగ్రస్తులకు మద్దతుగా నిలుద్దామని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21న మనం ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవం జరుపుకుంటా మనీ, ఈ రోజున, మనం ఈ వ్యాధి గురించి అవగాహన పెంచుకోవాలి, దానితో బాధపడుతున్నవారిని, వారి కుటుంబాలను ఆదుకోవాలి. మతిమరుపు అంటే కేవలం వృద్ధాప్యం వల్ల వచ్చే సాధారణ సమస్య కాదు, అది ఒక తీవ్రమైన మెదడు వ్యాధి అన్నారు.

**అల్జీమర్స్ అంటే ఏమిటి**

అల్జీమర్స్ అనేది మెదడు కణాలను నెమ్మదిగా నాశనం చేసే ఒక వ్యాధి. ఇది డిమెన్షియా అనే వ్యాధుల సమూహంలో అత్యంత సాధారణమైనది. ఇది మెదడులోని నరాల మధ్య సమాచారాన్ని అందించే "సిగ్నల్స్" ను ఆటంకం చేస్తుంది, దానివల్ల మెదడు పనితీరు క్షీణిస్తుంది.

**అల్జీమర్స్ వ్యాధికి ముఖ్యమైన లక్షణాలు**

జ్ఞాపకశక్తి కోల్పోవడం: ముఖ్యంగా ఇటీవల జరిగిన విషయాలను మర్చిపోవడం. సమస్యలను పరిష్కరించలేకపోవడం: సాధారణ పనులను కూడా చేయలేకపోవడం. గందరగోళం సమయం, ప్రదేశాల గురించి గందరగోళం చెందడం.

భాషాపరమైన సమస్యలు, సరైన పదాలు దొరక్కపోవడం.

వ్యక్తిత్వ మార్పులు, ఆందోళన, కోపం లేదా సామాజికంగా దూరం కావడం.

**భారతదేశంలో అల్జీమర్స్**

భారతదేశంలో అల్జీమర్స్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్ 2023లో ప్రచురించిన ఒక పరిశోధన ప్రకారం, భారతదేశంలో దాదాపు 7.4 మిలియన్ల మంది డిమెన్షియాతో బాధపడుతున్నారు. రాబోయే 25 ఏళ్లలో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా. వృద్ధుల సంఖ్య పెరగడం, జీవిత కాలం పెరగడం దీనికి ముఖ్య కారణాలు.

**ఎవరిని సంప్రదించాలి, హెల్ప్ లైన్లు**

ఈ లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే న్యూరాలజిస్ట్ (నరాల సంబంధిత వైద్యుడు) లేదా జెరియాట్రిషియన్ (వృద్ధుల వైద్య నిపుణుడు) ను సంప్రదించాలి. భారతదేశంలో సహాయం కోసం ఈ సంస్థలను సంప్రదించవచ్చు.అల్జీమర్స్ అండ్ రిలేటెడ్ డిసార్డర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఈ సంస్థకు దేశవ్యాప్తంగా అనేక శాఖలు ఉన్నాయి. ఇక్కడ కౌన్సిలింగ్, సంరక్షకులకు శిక్షణ, డేకేర్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి.

వృద్ధుల కోసం నేషనల్ హెల్ప్ లైన్ 14567 లేదా 14416 ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నెంబర్ ద్వారా వృద్ధులకు సంబంధించిన వివిధ సమస్యలపై సలహాలు, సహాయం పొందవచ్చు.

**చికిత్స - సహాయం**

ఇప్పటివరకు అల్జీమర్స్ కి పూర్తి నయం చేసే మందులు లేవు. కానీ యు ఎస్, ఎఫ్ డి ఏ ఆమోదించిన కొన్ని మందులు లక్షణాలను కొంతకాలం నెమ్మదిగా చేస్తాయి.ఇంట్లో వాతావరణం మార్చడం, సహాయక పరికరాలు ఉపయోగించడం, రొటీన్ రూపొందించడం వల్ల కూడా చాలా సహాయం అవుతుంది.ప్రతిరోజు కార్యకలాపాలు సులభంగా చేసుకునేలా సర్దుబాటు చేయడం కుటుంబం బాధితుని జీవిత నాణ్యత మెరుగుపరిచే ముఖ్యమైన మార్గమని డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ వివరించారు.

# అనంతను ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తాం : ఎమ్మెల్యే దగ్గుపాటి

### - పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భవాని రవికుమార్

### - స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వెంకటశివుడు యాదవ్





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మూడవ శనివారం సందర్భంగా నగరంలోని సూర్య నగర్ రోడ్ లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత డివైడర్ల మధ్యలో మొక్కలు నాటారు. మొత్తం ఇవాళ ఒక్కరోజు 500 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అధికారులు ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో అనంత నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత అన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ



సోమందేపల్లి ,మేజర్ న్యూస్ : సమాజంలో అలజడి సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సోమందేపల్లి పోలీసులకు పెనుకొండ డీఎస్పీ నరసింగప్ప సూచించారు. శనివారం సోమందేపల్లి పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ తనిఖీ చేశారు..ఈ సందర్భంగా పలు రికార్డుల పరిశీలనతోపాటు, పలు కేసులకు సంబంధించిన వివరాలు స్థానిక ఎస్సై ని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం డీఎస్పీ నరసింగప్ప మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తుల పై కఠినంగా వ్యవహరిస్తామని,ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మ పేరుతో మొక్క

కొత్తచెరువు, మేజర్ న్యూస్: ప్రతి ఇంటా అమ్మ పేరుతో ఓ మొక్కను నాటి సంరక్షించాల ని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో కొత్తచెరువు మండలం కె లోచర్ల-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ -మా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టపర్తి సిడిపివో జయంతి హాజరయ్యారు. ప్రతి మనిషి మంచి పోషక విలువలు కలిగిన సమతుల ఆహారం తీసుకోవాలి.తీసుకునే ఆహారంలో చక్కెరలు తక్కువగా వుండేలా చూసుకోవాలి అప్పుడే ఒబెసిటీ బారినపడకుండా శరీరం సమతులంగా వుంటుందన్నారు. ప్రతి ఇంటా తల్లి పేరుతో మొక్క నాటి దానిని తల్లి అంత భద్రంగా సంరక్షించాలన్నారు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీతో మొక్కను నాటించి గ్రామ ప్రజలతో పోషణ్ మహ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రజితతో పాటు మహిళా కార్యదర్శి చెన్నమ్మ బాయి, అంగన్వాడీ కార్యకర్తలు లీలావతి, సుబ్బలక్ష్మి, సుబ్బమ్మ, పార్వతమ్మ, కృష్ణ కుమారి, మంగమ్మ, శ్రావణి ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్న గుడ్డంపల్లిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### - ఎమ్మెల్యే ఆదేశాలతో 2000 మొక్కలు నాటించిన చైర్మన్, కమిషనర్



హిందూపురం మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం వద్దగల చిన్నగడ్డం పల్లి కంపోస్ట్ యార్డ్‌లో స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మునిసిపల్ చైర్‌పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో 2000 చెట్లు నాటారు. ఈ సందర్భంగా అధికారులు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అందరూ "స్వచ్ఛత హే సేవా" ప్రతిజ్ఞ చేశారు,ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, నాగేంద్రమ్మ, నాయకులు దుర్గా నవీన్, హరీష్ కుమార్, నజీర్, డి.ఈ.ఈ. లు లోకేష్, మదన్, ఏ.ఈ. రాజేంద్ర, సానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్ , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### - ఏబిసి పక్రియకు అనుమతులు మంజూరు - మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలో కుక్కల సమస్య పరిష్కారం కోసంచర్యలు చేపట్టామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొంత కాలంగా నగరంలో కుక్కల సమస్య అధికంగా ఉందని పిల్లలు పాఠశాలలకు వెళ్లే సమయంలోను,వృద్ధులు వాకింగ్ కు వెళ్లే సమయంలో,,బైక్ లలో వెళ్లే వారిపైన కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నాయని,రాత్రి వేళ సైతం ఇబ్బందులు పడుతున్నామని అనేక మంది తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు ఇటీవల నగర పర్యటనకు విచ్చేసిన డిఎంఏ సంపత్ దృష్టికి కుక్కల సమస్యలను తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) కు అనుమతులు మంజూరు చేశారన్నారు. దీనితో హర్యానా కు చెందిన స్నేహ అనిమల్ వెల్ఫేర్ సంస్థ ద్వారా అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) చేపట్టేందుకు ఇటీవల తాను అనుమతి ఇవ్వడం జరిగిందని,త్వరలోనే ఆ ప్రక్రియ మొదలవుతుందని ఆయన పేర్కొన్నారు.

## పెనుకొండ చారిత్రక స్థలాలను సందర్శించిన లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: పెనుకొండ చిన్నారులు సందర్శించడానికి ఉత్కృష్టమైన చారిత్రాత్మక ప్రదేశం, అక్కడ అనేక ఆకర్షణలు, పురాతన ఆలయాలు, కోటలు ఉన్నాయి, కొల్లకుంట వద్దగల లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పెనుకొండ చారిత్రక స్థలాలను సందర్శించారు,ముఖ్యమైన ఆకర్షణలు పెనుకొండ కోట శత్రువులకు దుర్భేద్యమైన కట్టడం పిల్లలకు కోట గోడలు, ప్రాచీన ద్వారాలు చూడటానికి మంచి అనుభవం ,గగన్ మహల్, కళాత్మక, చారిత్రిక భవనం, రాయలవారు వేసవి విడిది , తిమ్మరుసు జైలు, సమాధి ఇతర ప్రదేశాలు చిన్నారులు వారి ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు.



# హరితాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

### ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత - అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ హాజరై వైద్య విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ హరితాంధ్రప్రదేశ్ స్థాపన మన అందరి లక్ష్యం కావాలని, ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని, చెట్లు నాటువారు భగవత్ సేవకులను, మనం చెట్టు నాటి దానిని పదిలంగా పెరిగేలా చూసుకుంటే అది మనందరినీ అనేక రకాలుగా కాపాడుతుందని అందుకే వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు తెలిపారని తెలిపారు. రాబోయే 2025వ సంవత్సరం నూతన వైద్య విద్యార్థులకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క కళాశాల ప్రారంభంలో నాటి ఆ మొక్కలు ను వారు ఉన్న ఐదు సంవత్సరాల పాటు జాగ్రత్తగా చూసుకుంటే ఆ మొక్కలు పెరిగి పెద్దవై అందరికీ ఆక్సిజన్ అందిస్తాయని, అది సమాజము పట్ల వారి గుండె బాధ్యతను ప్రకృతిని కాపాడడంలో తెలియజేస్తుందని తెలిపారు. తర్వాత డాక్టర్లు, వైద్య విద్యార్థులు తో కలిసి ఎన్ఎస్ఎస్ స్మృతి వనం పార్కులో, ఉమెన్స్ హాస్టల్ లో, మెన్స్ హాస్టల్లో కొబ్బరి, మామిడి,




సపోటా, జామ తదితర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ శంకర్, హెచ్ ఓ డి లు ఆచార్య డాక్టర్ శివశంకర్ నాయక్, ఆచార్య డాక్టర్ శాంతిరెడ్డి, ఆచార్య డాక్టర్ దుర్గ, ఇతర డాక్టర్లు డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ ఇందిర, డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ భవాని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ అన్ని విభాగాల పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినం పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలో బిజెపి యువ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అనర్థాలపై "నమో యువ రన్" కార్యక్రమాన్ని విద్యార్థిని, విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రా రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో నేటి యువతరం గంజాయి కు డ్రగ్స్ కు తెలిసి తెలియని వయసులో అలవాటు చేసుకుని తమ జీవితాన్నే నాశనం చేసుకుంటున్నారని, ఇలాంటి చెడు బానిసలకు అలవాటు పడకుండా నేటి యువత చిన్న వయసులోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం వైపు నిత్యం పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, జోనల్ ఇంచార్జ్ సూర్యప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి,ఆంజనేయులు సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, లలిత్ కుమార్ వెంకటేశ్వర్ రెడ్డి, దేవి రెడ్డి లక్ష్మీదేవి, యువ మోర్చా నాయకులు రాజశేఖర్ గౌడ్, తేజేశ్వర్ రెడ్డి, దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు పాము శెట్టి నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, మారుతి గోవింద్ ప్రసాద్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ , రాజేష్, చంద్ర, కొండారెడ్డి, పవన్, ఓబిరెడ్డి, ప్రదీప్, మనోహర్, శ్రీనాథ్, చంద్రకళ, ప్రత్యూష నాగేంద్ర, చక్రధర్ రంజిత్ నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లుమరి పంచాయతీలో స్వచ్ఛత హీ సేవ

మడకశిర రూరల్ న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎంఎస్,రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ఆదేశాల మేరకు కల్లుమర్రి గ్రామ పంచాయతీ లో మొక్కలను నాటడం జరిగినది.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ నాగరాజు,వైస్ సర్పంచ్,నరసన్న, జంగంరెడ్డి,



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కృష్ణ మోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతలో బియ్యం స్మగ్లర్లు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో పేదలకు అందాల్సిన బియ్యాన్ని ప్రతిరోజు అక్రమ రవాణా చేస్తూ పేదల కడుపులు కొడుతున్న బియ్యం స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపారు వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు. వన్ టౌన్ పరిధిలో ఉన్న బియ్యం స్మగ్లర్లను స్టేషన్కు పిలిపించి. పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని చరికలు జారీ చేశారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ప్రతిరోజు అక్రమ రవాణా చేస్తూ, సికేపల్లి సమీపంలో ఉన్న మరో మెయిన్ స్మగ్లర్లకు ఈ బియ్యాన్ని అమ్ముతున్నట్టు పక్కా సమాచారం రావడంతో,, చాలాసార్లు పోలీసులు దాడులు చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు, నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ తెలియజేశారు.




## ఆకుతోటపల్లిలో రైతులకు యూరియా పంపిణీ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఏవో వెంకట కుమార్ ఆధ్వర్యంలో శనివారం



ఆ గ్రామ రైతులకు యూరియా పంపిణీ చేశారు. జిల్లా సంయుక్త కలెక్టర్, జెడిఎ, ఏడిఏ ఆదేశాలను అనుసరించి.. నిబంధనలు మేరకే పాసుపుస్తకం ఉన్న ఒక రైతుకు ఒక బస్తాలు చొప్పున ... మొత్తం శనివారం ఒక్కరోజే 140 బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు ఏమో వెంకట కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతుల పంటల సాగులో యూరియా మోతాదు మేరకే వాడాలని... ఎక్కువగా వాడుకోవద్దని... నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బీ మురళీకృష్ణ, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి, గ్రామ సర్పంచ్ ప్రసాద్ ,టిడిపి నాయకులు రైతు సేవా కేంద్ర సిబ్బంది నళిని, మల్లికార్జున, భరత్, జయ చంద్ర పాల్గొన్నారు.

# ప్రజలందరూ పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండాలి

**ఈ సంవత్సరంలో కోటి మొక్కలను నాటడమే లక్ష్యం..**
**- పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:** ప్రజలందరూ పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండాలని, ఈ సంవత్సరంలో కోటి మొక్కలను నాటడమే లక్ష్యము అని పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా హిందూపూర్ రోడ్డు, ఎర్రగుంట బ్రిడ్జ్ అవతల గల రోడ్డు సమీపంలో స్వయంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం ఆర్డీఓ మహేష్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ధర్మవరం మున్సిపాలిటీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జిల్లాను ముందడుగు లో ఉండే విధంగా ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండటంతో పాటు మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని తెలిపారు. అప్పుడే ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, అనుకూలమైన ప్రాంతాలలో కూడా మొక్కలను నాటుతూ సంరక్షించుకునే బాధ్యత కూడా స్వీకరించాలని తెలిపారు. ఇప్పటికే 15 లక్షల మొక్కలు ఫారెస్ట్ కేంద్రంలో ఉన్నాయని, వీటిని తగినచోట నాటాలని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం చెట్లను నరకడం కూడా చట్టరీత్యా నేరమని, అలాంటి వారి పైన కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, టిపిఆర్ఓ విజయభాస్కర్, టిపిఓ అలివేలమ్మ, మున్సిపల్ డీఈ వీరేష్, అటవీ శాఖ అధికారులు మల్లికార్జున, ఆక్కులప్ప, పుల్లప్ప, గిరీష్, సచివాలయ ఉద్యోగులు, సి ఎస్ డి టి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి తెదేపా నాయకులు సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పాలసముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కీ ఇటీవల ప్రభుత్వం ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది. సత్య సాయి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీద అవార్డు అందుకు గాను నేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామంజులు అధ్యక్షతన క్లస్టర్ మీటింగ్ ఏర్పాటు చేశారు క్లస్టర్ మీటింగ్ లో ఉత్తమ ఉపాధ్యాయులు అశోక్ తెలుగు దేశం పార్టీ నాయకులు పూల మాలలతో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ క్లస్టర్ లోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ లు, ఎం ఆర్ సిలు పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు చంద్ర, మనోహర్, జయచంద్ర రెడ్డి, మూర్తి, గంగాధర్, హరీష్ రెడ్డి, ఇర్షాద్, సుధాకర్, మల్లి, జగదీష్ పాల్గొన్నారు.

## గ్రామాలలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రారం భించిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ అనే కార్యక్రమం, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయంగా సెప్టెంబర్ 17వ తారీకు నుండి మండలంలో ప్రారంభమైన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం. శనివారం బైరవాని తిప్ప గుండిగానిపల్లి గ్రామాలలో వైద్యాధికారి డాక్టర్ అఫ్ తాబ్ ఆధ్వర్యంలో జరిగింది. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన మెడికల్ క్యాంపులో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కాన్సర్, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల్లో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు అదేవిధంగా గర్భవతులకు పరీక్షలు నిర్వహించి చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, ఏఎన్ఎం లు శశికళ, మహాలక్ష్మి, సన్న లింగమ్మ, సువర్ణమ్మ ఎంఎల్ హెచ్ పీ లు ద్రాక్షాయణి, ఉపేంద్ర, మృదుల ఆశా కార్యకర్తలు హనుమక్క పద్మక్క, నాగలక్ష్మి, శిల్ప మరియమ్మ మాలాశ్రీ హనుమక్క పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ క్రిందపడి శ్రీకాంత్ (25)అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని రామునేపల్లి గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు ,రాధమ్మ దంపతుల కుమారుడు బోయ శ్రీకాంత్ శనివారం ద్విచక్ర వాహనంలో కనగానపల్లి వద్ద ఉన్న పొలంలో పంటకు మందు కొట్టడానికి వెళ్లి సాయంత్రం తిరిగి రామనేపల్లి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో గొందిరెడ్డిపల్లి గ్రామం వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారిపై వెళ్తున్న టిప్పర్ కింద శ్రీకాంత్ పడ్డాడు ఈ ఘటనలో అక్కడికక్కడే శ్రీకాంత్ మృతి చెందాడు . ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు .

## "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ భారత సేవ"

**-మొక్కలు నాటిన ఎంపీడీవో తేజోష్ణ,**
**డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థ నాయుడు**

**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి పంచాయతీ పరిధిలోని పి కొండాపురంలో మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ భారత్ సేవ్ లో భాగంగా ఎంపీడీవో తేజోష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అస్వర్థ నాయుడు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం పోషించడం వల్ల వాతావరణం సమతుల్యతతో పాటు అధిక ప్రయోజనాలు చేకూరుతాయని, దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం ఆరోగ్యకరమైన ఉపయోగం కలుగుతుందని, వర్షాలు విస్తారంగా కురుస్తాయని రైతులకు మిక్కిలిగా ఉపయోగ పడుతుందన్నారు. భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో బోర్లు బావులలో నీరు సమృద్ధిగా ఉంటాయన్నారు. మొక్కల పెంపకం మానవాళి ప్రగతికి మెట్లని, కాలుష్యం లేని వాతావరణాన్ని అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అస్వర్థనాయుడు, ఆదినారాయణమ్మ, వెలుగు వల్లప్ప, పంచాయతీ కార్యదర్శులు, మరియు టిడిపి నాయకులు ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాసులరెడ్డి, గౌస్ ఫిరా, జింకల సంజీవ, మోహన్ కృష్ణ, శివశంకర్, మహేష్, రంగస్వామి, కుమార్, మంద్లరాజు, శ్రీనివాసులు, లాలప్ప, మధు, గోమతి శంకర్, గంప మల్లయ్య, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




## హెల్త్ క్లినిక్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామంలో హెల్త్ క్లినిక్ ను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియచేశారు. ఈ సందర్భంగా దీనికి ఎంత మంది రోగులు వస్తున్నారని, ఎంతమంది గర్భవతులు ఉన్నారని వారి వివరాలను సంబంధిత రిజిస్టర్ నందు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. హెల్త్ క్లినిక్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డాక్టర్ ఏ సమయం వచ్చేది తదు సమయంలో సూచిక పోటు ద్వారా తెలిపి సమయానికి రోగులకు వైద్యం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో హెల్త్ క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యా సంస్థల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళా శాలలో స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్స్ విజయ లక్ష్మి భక్తవత్సలం ల అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ పీఓ లు ఆజాద్ బాల మోహన్ ల పర్యవేక్షణ జరిగిన కార్యక్రమంలో భాగంగా కళాశాలల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి కళాశాల ఆవరణం శుభ్రపరిచారు. కళాశాలల ఈ కార్యక్రమం అనంతరం ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థుల చేత స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవింద్, ధనమ్మ, లక్ష్మీ సుహాసిని, శ్వేతా, నూరిన్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ శుభ్రత... ప్రయాణికులకు భద్రతే లక్ష్యం

**- ఆర్టీసీ డిపో సిబ్బందితో ప్రతిజ్ఞ - డిపో మేనేజర్ సత్యనారాయణ.**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో గ్యారేజీ సిబ్బందితో కలిసి ఆర్టిసి డిపో మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..... ఆర్టీసీ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచి తేనే ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు మార్గదర్శకంగా నిలుస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని, స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై మరియు ప్రత్యామ్నాయల వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నించాలని మన ఆంధ్రప్రదేశ్లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు గ్యారేజ్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

**- జూనియర్ సివిల్ జడ్జి నందిని.**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి నందిని తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ నేతృత్వంలో జడ్జి నందిని మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు అందరూ మొక్కలు నాటాలన్నారు. చెట్లు పెంచడం వల్ల కాలుష్య నివారణ తగ్గి ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డీఎల్ఎన్ మూర్తి, న్యాయవాదులు బాబా, బిల్లే రవీంద్ర, గోపి, నరేష్, భాస్కర్ గౌడ్, సుబ్బరాయుడు, కోర్టు సిబ్బంది. ఫారెస్టు అధికారులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ దివస్‌పై ర్యాలీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీవో పోలప్ప, ఎంఈఓ చిన్నికృష్ణ లు పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినుల తో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. స్వర్ణాంధ.. స్వచ్ఛ దివాస్.. స్రీన్ ఏపీ అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా మొక్కల పెంపకం వాటి ఆవశ్యకత పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ 2 ఓబులరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయు లు చలపతి, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# బట్రేపల్లి జలపాతం వద్ద నగరవనం



కదిరి, మేజర్ న్యూస్: "గ్రీన్ ఏపి" కార్యక్రమం లో భాగంగా శనివారం కదిరి అటవీక్షేత్ర సిబ్బం ది ఆధ్వర్యంలో తలుపుల మండలం లోని బట్రేపల్లి లో నగర వనం నందు వివిధ జాతులకు చెందిన అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటారు. ప్రతి నెలా మూడవ శనివారం రోజున స్వర్ణ ఆంధ్ర .. స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా వివిధ ప్రదేశాలలో మొక్కలు నాటడం జరుగుతూ ఉన్నది. అలాగే గ్రీన్ ఏపి నినాదంతో కొత్తగా రూపుదిద్దుకుంటున్న " బట్రేపల్లి నగరవనం" నందు మొక్కలు నాటడం జరిగింది. తదనంతరం అటవీ క్షేత్ర సిబ్బందిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్య క్రమంలో అటవీక్షేత్రాధి గుర్రప్ప, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామచం ద్రారెడ్డి, దామోదర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాయసం హరిప్రసాద్, భాస్కర్, వెంకటేష్, నాగరాజు, అనిల్ కుమార్, శ్రీరాములు, శ్రీనివాసులు, నరసింహమూర్తి, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, రేణుక,మంజుల పాల్గొన్నారు.

# పురం మున్సిపాలిటీకి రూ 2 కోట్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల



హిందూపురం మేజర్ న్యూస్:- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషితో హిందూ పురం మున్సిపాలిటీ లోని దళిత వాడలలో మౌలిక వసతుల సదుపాయం కోసం ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రూ .2 కోట్లు రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ చాంబర్లో ఎమ్మెల్యే వీరయ్య తో పాటు కమిషనర్ మల్లికార్జున లు తెలుగుదేశం పార్టీ దళిత కౌన్సిలర్లు, నాయకులతో సమావేశం అయ్యారు. మున్సిపాలిటీకి మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళిత వాడ లోనే అభివృద్ధికి వినియోగించాలని సమావేశంలో విన్నవించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందూపురం మున్సిపాలిటీ వార్డులలో ఉన్న ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలు ప్రధానంగా డ్రైనేజీ, సిసి రోడ్డు, వాటర్, వీధిలైట్లు, కమ్యూనిటీ హాల్ వంటి సమస్యల పరిష్కారానికి ఈ నిధులను ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్లు నాగేంద్రమ్మ, సతీష్ కుమార్, నాయకులు జై సింహ, సుమో సీన, మోద శివ, సుబ్బయ్య,మహేష్, నాని, ఇతరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మాసోత్సవంపై అవగాహన

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల దేమకేతేపల్లి సెక్టర్ లో దేమకేతేపల్లి పంచాయతీ గాండ్రాలపల్లి అంగన్వాడి సెంటర్లో శనివారం పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ టి.వరలక్ష్మి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరు కాగా, సూపర్వైజర్ సునీత బాయి ఆధ్వ ర్యంలో తల్లులు, గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. పౌష్టికాహార మాసోత్సవం గురించి సిడిపిఓ వరలక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం గర్భవతులకు, బాలింతలకు తప్పనిసరిగా తీసుకోవాలని, ముఖ్యంగా ఆకుకూరలు కూరగాయలు, పండ్లు, పప్పు దినుసులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యంగా



ఉంటారని వివరించారు. పిల్లల్లో పోషణ లబ్ధిదారులు, పోషణ ట్రాక్ స్వీయ నమోదు ప్రక్రియ పిల్లల్లో జంక్ ఫుడ్ ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిడిపిఓ తెలియజేశారు. ఈ పౌష్టికాహార మాసోత్సవం ఈనెల 16 నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు వరకు ప్రతి అంగన వాడి సెంటర్లో నిర్వహించిన గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం గురించి వివరించాలని అంగన్వాడీ కార్యకర్తలకు టిడిపిలో సూచించారు. ఈ కార్యక్రమంలో దేమకేతేపల్లి పంచాయతీ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య రక్షణ పిల్లల ఆరోగ్య సంరక్షణనే..

## – స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ ప్రధాన లక్ష్యం .. డాక్టర్ మధుసూదన్



కదిరి, మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్య రక్షణ, పిల్లల సంరక్షణ కోసం మన భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా,ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు "స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభయాన్" అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకూ దేశ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శిబి రాలు ఏర్పాటు చేసి మహిళలు , గర్భిణీ లు , పిల్లలు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడ కుండా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వైద్యుల సహకారం అందించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అప్పుడే మీకు పుట్ట బోయే బిడ్డ కూడా ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. మహిళలు కూడా ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం కూడా సురక్షితంగా ఉంటుందని కావున మహిళలు క్యాన్సర్, రక్తహీనత వంటి సమ స్యల బారిన పడ కుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించు కోవాలని కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన "స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభయాన్ ను వినియోగించు కొవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో డిసిహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిం టెండెంట్ డాక్టర్ విజయ లక్ష్మీ, వైద్యులు హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు లక్ష్మణ కుటాల, మహిళలకు, గర్భిణీ స్త్రీలకు పలు సూచ నలు చేసిన అనంతరం గర్భిణీలకు,బాలింతలకు పౌష్టిక ఆహారం అందించారు.ఈ కార్యక్రమం అనంతరం హాస్పిటల్ ఆవరణం లో మొక్కలు నాటి స్వచ్ ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం , ప్లాస్టిక్ నిర్మూలిం చడానికి తమ వంతు బాధ్యతగా కృషి చెయ్యాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వర్ణాంధ్రపై అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర పై అవగాహన కల్పించి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామా నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్ర, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తోందన్నారు. చెత్తను ఎరువులుగా మార్చు కునే విధానం అందరికీ ఆదర్శమని, ఇంటి వద్దే మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని, చెట్లు నాటి బతికించే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సోంపాలెం నాగభూషణం, చిన్నప్ప, ప్రిన్సిపాల్ హమీద్ బి, వివో పిఆర్డి మురళి శ్రీనివాసరావు, ఏపీ ఎం జయంతి, ఏవో భారతి, ఏపీఓ మరియమ్మ, పంచాయతీ సెక్రటరీ కృష్ణమూర్తి రెడ్డి, పంచాయతీ సిబ్బంది బిగ్, శ్రీనివాస నాయక్, అంగన్వాడి కార్యకర్తలు, నూరిత మంజుల వాణి , ఉపాధి సిబ్బంది, బాబ్జాన్ శివన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లసముద్రం ఎంపీపీ స్కూల్లో స్వభావ్ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత



మడకశిర రూరల్ న్యూస్:భారత ప్రభుత్వం స్వచ్ఛత ఈ సేవ ప్రచారంలో భాగంగా నిర్వహిం చబడిన ఇది ఒక ప్రత్యేక పరిశుభ్రత ఉద్యమం.ఈ కార్యక్ర మం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్ర జాతీయ స్థాయిలో వివిధ కార్యాచరణతో కొనసా గుతూ ఉంది. ఈ సందర్భంగా..సత్యసాయి జిల్లా మడకశిర మం డలం బుల్లస ముద్రం ఎంపీపీ, స్కూల్లో నిర్వహించడం జరిగినది. ఇందులో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్ కృష్ణా నాయక్,మండల కోఆర్డినేటర్ సతీదేవి,లు పాల్గొన్నారు. అనంతరం డిస్టిక్ కోఆర్డినేటర్ ఆర్,కృష్ణా నాయక్ మాట్లాడుతూ..స్వభావ్ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ,కార్యక్రమంపై పలు పరిశుభ్రత విషయాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మండల కోఆర్డినేటర్ లతో పాటు పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు. సచివాలయ సిబ్బంది రమా,తులసి, సుమలత, మండల ఎస్సీ సెల్, అధ్యక్షుడు, ఎస్,నరసయ్య, పాల్గొన్నారు.

# మానవ మనుగడకి చెట్లు ఎంతో ముఖ్యం : తహసిల్దార్




లేపాక్షి మేజర్ న్యూస్ : చెట్లు మొనగడికి ఎంతో ముఖ్యమని తహసీల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు మండల పరిధిలోగల నాయన పల్లి గ్రామం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భూమాత ప్లానెట్ కేర్ ఫౌండేషన్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొదట ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాహసిల్దార్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేశారు ఆ తర్వాత తాహసిల్దార్ మాట్లాడుతూ కాలుష్యం పెరగకుండా చెట్లు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులు కూడా చెట్లు కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు ఆ తరువాత భూమాత ప్లానెట్ కేర్ ఫౌండేషన్ ను ప్రారంభించడం జరిగింది ఫౌండేషన్ నిర్వాహకులు గురు ప్రతాప్ గాంధీ, సెక్రటరీ సింధుజ, ట్రెజరర్ మానేంపల్లి ఆదిమూర్తి, ట్రష్టి సభ్యులు మంజుల మూర్తులు తహసిల్దార్ కు సర్ మనం చేశారు, ఈ ట్రస్టు ద్వారా రాబోయే కాలం లో ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్యశ్రీ శిబిరాలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# అమ్మ పేరుతొ మొక్క నాటాలి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి ఇంట అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పుట్టపర్తి మండలం కొట్లపల్లి అంగన్వాడీ కేంద్రం లో ఆధ్వర్యంలో పోషణకార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా పుట్టపర్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆర్డబ్ల్యూ యస్ గంగాధర్ పాల్గొని తల్లులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతి మనిషి మంచి పోషక విలువల కలిగిన సమతుల ఆహారం తీసుకోవాలని తీసుకునే ఆహారంలో చక్కెరలు తక్కువగా ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఒబెసిటీ బారిన పడకుండా శరీరం సమతులంగా ఉంటుందన్నారు. ప్రతి ఇంత తల్లి పేరు ఒక మొక్కను నాటి దానిని తల్లి అంత భద్రంగా సంరక్షించాలి అన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీతో మొక్కలు నాటించి గ్రామ ప్రజలకు ఓషన్ మహా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లబ్ధిదారుల కు బాలసంజీవని కిట్ ను పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రం లో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఏ ఈ, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి కార్యకర్తలు నాగమణి సౌభాగ్య వెంకట నారాయణమ్మ లక్ష్మీనరసమ్మ ,సుకన్య, పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సి.ఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ



ఊరేగించారు. నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయముఖ మంటపములో కొలువుదీర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్, దండా వెంకటేశులు, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబి దేవి



రాప్తాడు మేజర్ న్యూస్ : మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని కుటుంబ ఆరోగ్య బాధ్యత మహిళల మీదే ఆధారపడి ఉంటుందని జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బీ దేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రాథమిక వైద్యశాలలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని వైద్యాధికారులు శ్రావణి, శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వా లు మహిళలకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమంలో నిర్వహి స్తోందని వైద్యుల సూచనల మేరకు మహిళలు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు అదేవిధంగా గర్భిణీలు పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బంది , ప్రజల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె అందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాల్, మండల కన్వీనర్ పంపుకొండప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్న , తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, వైద్య సిబ్బంది శ్రీధర్ బాబు , సిహెచ్ ఓ ప్రసాద్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# యూరియా సజావుగా పంపిణీ చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో యూరియా పంపిణీ సజావుగా పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆదేశించారు. శనివారం ధర్మవరం మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుకాణంలో ఎంత మేర యూరియా నిల్వ ఉందని ప్రస్తుతం వరకు ఎంత పంపిణీ జరిగిందని తదితర వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. యూరియా నిలువలకు సంబంధించి రిజిస్టర్ నందు నమోదు చేసి ఉంచాలన్నారు యూరియా పంపిణీలో ఇలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యనమలపల్లి చెరువులో బిజెపి నాయకుల జలహారతి..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా యనమల పల్లి చెరువు నిండి మరవపారవడంతో జిల్లా బిజెపి నాయకులు హర్షం వ్యక్తం వ్యక్తం చేసి అనంతరం జలహారతి ఇచ్చారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఎనుములపల్లి చెరువు మరవ పారడంతో గంగపూజ చేసి జలహారతి ఇచ్చి గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వర్షాల కురవడం వల్ల జిల్లాలోని చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయని పవిత్ర నది అయిన చిత్రావతి ఉప్పొంగి ప్రవహిస్తుందని భూగర్భ జలాలు వృద్ధిచెంది సాగు, తాగునీటి కి ఇబ్బందులు తొలగిపోతున్నాయని, తెలియజేశారు. రైతులకు సకాలంలో వర్షాలు పడటం వల్ల నదులు చెరువులలో నీరు ప్రవహించడం వల్ల పంటల సాగు చేయడానికి నీటి ఇబ్బందులు లేకుండా బీడు భూములు సైతం సాగు చేయడానికి అనుకూలమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు కొండమరాజు, కత్తి రాజారెడ్డి, బాలగంగాధర్ జిల్లా కార్యదర్శి జిల్లా కోశాధికారి సురేంద్రబాబు ఐ.టి సెల్ కన్వీనర్ భాస్కర్ సోషల్ మీడియా కో కన్వనర్ మేదర శీన పట్టణ ప్రధాన కార్యదర్శులు నారాయణ లక్ష్మీనారాయణ నాయక్ నారాయణస్వామి పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మిక పరిశీలన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సంధ్య ఫెర్టిలైజర్ దుకాణం, గోడౌన్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన స్టాక్ ను జెసి పరిశీలించారు. ఆ తర్వాత ఈ-పంట నమోదు ప్రక్రియ వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల ఆఖరులోగా ఈ-పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగ నాయకులు, మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్, వీఏఏ షానవాజ్ , విఆర్ఓ సోమశేఖర్, ఎంపిఈఓలు అస్లాం భాష, విజయ్ కుమార్ నాయక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఎర్రగుడి గ్రామంలో ఘనంగా శ్రీ గిరినాథ స్వామి జలధి పూజ





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎర్రగుడి గ్రామ ప్రజలకు ఆరాధ దైవమైనశ్రీ గిరినాథప్ప స్వామి జలది పూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారి మూలవిరాటకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ప్రత్యేకంగా అలంకరించి అనంతరం గ్రామ సమీపంలో ఉన్న పెద్దవంకకు అర్చకులు గ్రామ ప్రజల అక్కడికి వెళ్లి మడుగులోనీ (నీటిలో) అర్చకులు గంగ పూజ చేసి అనంతరం కలశంలో గంగను తీసుకొని అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు భజనలతో పురవీధుల గుండా గోవింద నామస్మరణతో ఆలయముకు గంగతో కలశము తీసుకొని వచ్చే సమయంలో అర్చకులకు పూనకంపుని భక్తులు కోరుకొనే కోరికలను తీర్చడం కొన్ని సంవత్సరాలుగా వస్తున్న అనవాయతి, సంతానం లేని వారికి, వర్షం కోసం, పంటలు ఎలా పండుతాయో కోరుతారు. కోరిన వారికి కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి, ఆలయానికి గంగ కలశముతో చేరుకోనీ ఆలయం చుట్టు ప్రదర్శన చేసి ధ్వజ స్థంభం వద్ద నల్ల రేగడ భూముల్లో సాగు చేసే పంటలు విత్తనాలను రాసులు పోసి ఏ పంట సమృద్ధిగా పంట పండుతుందో రైతులు శ్రీ గిరినాథప్ప స్వామి వారినీ కోరుతారు వారి కోరిక మేరకు కంది పంట 75శాతం రైతులకు, 25% దేవుడు కి, ధనియాల పంట సగభాగం, పప్పు సెనగ పంట 60 శాతం రైతులకు 40 శాతం దేవుడు కి, జొన్నలు 25 శాతం రైతులకు 75% దేవుడికి పంటలు పండుతాయని స్వామివారి ప్రజలకు తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం తీర్థ ప్రసాద వినియోగం, ఈ కార్యక్రమం ప్రతి ఏట ఉత్తర కార్తెలో జరుపుతారు. రాత్రికి భజన కార్యక్రమంతో జల్లిది పూజ కార్యక్రమం ముగిసాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏ లు వారి సమస్యల పైన నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మూడవ రోజు వారి దీక్షకు మద్దతుగా ఏఐటీయూసీ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయం దగ్గర వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. వీఆర్ఏలు తమ సమస్యల సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులపాటు చేపడుతున్న నిరాహార దీక్ష కార్యక్రమంలో వీఆర్ఏలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఈనెల 22వ తేదీ వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో వారు పెద్ద ఎత్తున కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు, ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి కూడా సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కూడా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవి కుమార్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, ఆదినారాయణ,బత్తలపల్లి మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సన్న పెద్దన్న, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మను విమర్శించే స్థాయి కాదు

**గోరంట్ల మండల కురుబ సంఘం నాయకులు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : మంత్రి సవితమ్మను విమర్శించే స్థాయి జబ్బాల శ్రీనివాస్ కు లేదని గోరంట్ల కురబ సంఘ నాయకులు అన్నారు. విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ అక్టోబర్ 5వ తిరుపతి పట్టణంలో కురువల ఆరాధ్య ఆధ్యాత్మిక గురువు శ్రీమహా భక్త కనకదాసు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవితమ్మ అధ్యర్యంలో జరగబోవు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఒక రాజకీయ తాబేదారు అయిన జబ్బల శ్రీనివాసులు బహిష్కరించాలని అనడం విడ్డూరంగా ఉందని కురుబ సంఘం నాయకులు అన్నారు. ఈ విషయంపై పార్టీలకతీతంగా గోరంట్ల మండల కురువ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కురుబ సంఘం కార్యదర్శి దేవానంద మాట్లాడుతూ కురుబలు పిలిస్తే పలికే కురుబల ఆడబిడ్డ, రాష్ట్ర మంత్రి సవితమ్మ, దాతృత్వం, సేవా భావముతో ప్రజల యొక్క అభివృద్ధి తన ప్రథమ అజెండాగా కర్తవ్యం గా భావిస్తూ ముందుకు సాగుతూ ప్రజలతో మమేకమై ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున మంత్రి సవితమ్మ గురించి రాష్ట్ర ప్రజలకు కురువ సోదరులకు బాగా తెలుసునని,కొనియాడారు. అంతేగాక కురువులకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా వారి ఇంటి తలుపు తట్టి మీకు నేనున్నానంటూ మనోధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగిపోతూ రాష్ట్రంలోనే కురుబల ఆడబిడ్డగా గుర్తింపు పొందిన సవితమ్మ గురించి మీకు ఏమి తెలుసని ఆయన ప్రశ్నించారు. గతంలో కూడా రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేసిన అప్పుడు కనపడని సవితమ్మ సవితా చౌదరి గా నీకు ఇప్పుడు కనపడిందా పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో కురుబ సామాజిక వర్గం అత్యధికంగా ఉండటంచే అదే సామాజిక వర్గానికి చెందిన సవితమ్మ ను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యర్థి పై అధిక మెజార్టీతో గెలిచిన వెంటనే క్యాబినెట్లో మంత్రిగా అదియును బీసీ వెల్ఫేర్ మినిస్టర్ గా అవకాశం కల్పించారని, అందుకే ఆమె బీసీలు అంటే అంత అభిమానం, మెగా డిఎస్సీ మరియు సివిల్ సర్వీసెస్ వంటి పోటీ పరీక్షలకు నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతకు ఉచిత శిక్షణ అందించడంలో బీసి సంక్షేమ శాఖ చేసిన కృషికి గుర్తింపు గా దేశ రాజధానిలో స్కోచ్ అవార్డును బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అందుకున్నారని, జబ్బల శ్రీనివాస్ నీవు కురువ కులస్తుల కోసం ఏదైనా చేసావా, చేసి ఉంటే ఇది నేను చేశానని ఒక్కటి చెప్పు చాలు చూద్దాం అని నిలదీయండి జరిగింది. ఎవరైనా సరే కుల అభివృద్ధికి పాటుపడితే అందరూ హర్షిస్తారని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుబ సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేశులు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి దేవానంద, గుమ్మయ్య గారి పల్లి నాగరాజు, మనం రిపోర్టర్, సంఘం ప్రచార కార్యదర్శి కిష్టప్ప, సురేష్ కుమార్, నారాయణస్వామి, సురేష్, నాగరాజు, అంగడి సురేష్, శ్రీనివాసులు, గంగాధర్, మోహన తదితర కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పీహెచ్సీలో స్వచ్ఛాంధ్ర - ఆరోగ్యాంధ్ర



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ ను ఆరోగ్యాంధ్రగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో స్వచాంధ్ర ఆరోగ్యాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్ ఆధ్వర్యంలో స్కౌట్ విద్యార్థులు ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం నిర్వహించి అక్కడి పరిసరాలను పరిశుభ్రం చేశారు. విద్యార్థులతో కలిసి ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో కలిసి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర గా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్ శేఖర్, ఆరోగ్య సిబ్బంది గౌస్ పీరా, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో పర్యావరణ సమతుల్యం సాధ్యం

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే పచ్చదనం పెంపొంది పర్యావరణ సమతుల్యం సాకారం అవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. ఆదినారాయణ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. విద్యార్థులకు పచ్చదనం - పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే గాలి నాణ్యత మెరుగుపడి పర్యావరణ సమతుల్యం సాధ్యపడుతుందని గుర్తు చేశారు. నీరు స్వచ్ఛంగా ఉంటే ఆహారం, కలప, ఔషధాలు లాంటి అనేక వనరులు లభిస్తాయని తెలిపారు. అదేవిధంగా చెట్లు నీటిని శుద్ధి చేస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ విద్యార్థుల చేత కళాశాల ఆవరణంలో మొక్కలు నాటించి వాటికి నీరు పోయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకటరాముడు, ఎం. పరమేష్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ రణభేరి బహిరంగ సభకు తరలిరండి..

**రాష్ట్ర కార్యదర్శి జయ చంద్ర రెడ్డి**



**రామగిరి మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 25న గుంటూరులో జరిగే యూటీఎఫ్ రణభేరి బహిరంగ సభ గురించి రామగిరి మండలం కుంటిమద్ది ఉన్నత పాఠశాల లో వివరించి అధిక సంఖ్యలో తరలిరావాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయ చంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో శనివారం బహిరంగ సభపోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని కావున అందరూ తరలిరావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రామగిరి మండల అధ్యక్షులు బాలగొండ్ల శివయ్య ,మండల నాయకులు ఆర్.గోపాల్ రెడ్డి, గడ్డం రామ్మోహన్,ఈ. మల్లేశు శివారెడ్డి ,డి.పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనమందరి బాధ్యత



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్వచ్ఛత ఈ సేవా సచివాలయం 2 ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం నరేష్ రెడ్డి పచ్చని చెట్లను నాటుదాం, పరిశుభ్రతను కాపాడుదాం అనే నినాదాలతో తమ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛభారత్ లో పనిచేసే కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారికి బ్లౌజులు వారికి సరిపడే మెటీరియల్ ఎల్ డి ఎం చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ రాంబాబు, ముత్యాలన్న మోహన్, సచివాలయ సిబ్బంది, శివలింగప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ వెలుగు ఆఫీస్ యానిమేటర్ నరసింహులు, హరీష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

**మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్**






**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత తీసుకోవాలని మండల విస్తరణాధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు శనివారం ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షత వహించగా తెదేపా నాయకులు పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, వార్డు సభ్యులు రామాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పార్టీ నాయకులు కండక్టర్ తిమ్మప్ప, మాజీ ఎంపీటీసీ సుంకన్న, వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అక్కడ మానవహారం నిర్వహించి, అందరి చేత పరిశుభ్రత పర్యావరణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన రహదారి పొడవున ఉన్న దుకాణాల యజమానులకు మొక్కలను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప, ఉపాధి ఏపీవో సుజాత, తెదేపా నాయకులు మాజీ ఎంపీపీ సి నాగేశ్వరరావు, పాతపేట గోవిందు, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, కుమారస్వామి, కలందర్, తాజుద్దీన్, పంచాయతీ సిబ్బంది అబ్దుల్, నరసింహులు, మేస్త్రీలు రామాంజనేయులు, లేపాక్షి, జైనుసాబ్, చిన్న రామాంజనేయులు. మహేష్ , స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ జయ ప్రకాష్ గౌడ్, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసిన కూటమి ప్రభుత్వం

**ప్రతి మనిషికి రూ.25లక్షలు మెడికల్ వర్తిస్తుంది**
**జడ్పిటిసి రామ్మోహన్ చౌదరి**
**స్వస్తినారి స శక్తి పరిహార ప్రోగ్రాం వంటారెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్యురాలు - ఆసియా**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని జడ్పిటిసి రామ్మోహన్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని వంట రెడ్డి పల్లిలో గ్రామంలో స్వస్తి నాని స శక్తి పరిహార అభియాన్ ప్రోగ్రాం వైద్యురాలు ఆసియా, జడ్పిటిసి రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతిదినం గ్రామంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రాథమిక వైద్య సిబ్బంది ఆరోగ్య క్యాంపులను గ్రామాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెడ్పిటిసి రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా వైద్యాధికారులు ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డు ఉంటుంది. ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరికి 25లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది అని తెలియజేశారు. ఆరోగ్యం పట్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స కొరకు రావాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కమలమ్మ, సూపర్డెంట్ లీలావతి, సిడిపిఓ పద్మావతి సూపర్వైజర్ పద్మజ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలువలు కలిగిన విద్యను పెంపొందించుకోవాలి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్య అభ్యాసానికి అలవాటు పడాలని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సమాజ సేవకులు కంప్యూటర్ సంస్థ డైరెక్టర్ జయన్న విద్యార్థులకు గురుకుల ప్రవేశ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించారు. స్థానిక నార్త్ ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టడీ మెటీరియల్ వితరణ దాత, గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ జయన్న, కుందుర్పి మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, హెచ్ఎన్ తిప్పేస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో ప్రతి విద్యార్థి విద్యతో పాటు విలువలను కుడా పెంపొందించుకోవాలని, సమాజానికి అనుగుణంగా అన్ని రంగాలలోనూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అనంతరం పాఠశాలలో చదువుతున్న 30మంది విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షల స్టడీ మెటీరియల్ అందించారు. కంప్యూటర్ సంస్థ డైరెక్టర్ జయన్నను దుశాలువ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ఛైర్మన్ గోపిచంద్, మాజీ సర్పంచ్ శివలింగప్ప మల్లికార్జున (వెటర్నరీ ఆఫీసర్), జె.సురేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 15వ తేదీన అనంతపురం పట్టణంలోని లలిత కళా పరిషత్ వేదిక నందు జానపద మహా బృంద నృత్యం దాదాపుగా 2000మంది శిష్య బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ధర్మవరం పట్టణం కి చెందినటువంటి చందు డాన్స్ అకాడమీ వారి శిష్య బృందం పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు, మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు విచ్చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు నృత్యం చేసినటువంటి చిన్నారులు అందరికీ కూడా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్, రంగస్థల సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం వారి సర్టిఫికెట్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా సాధన స్కూల్ కరస్పాండెంట్ ఎన్ సీతాపతిరావు, డాన్స్ మాస్టర్ చంద్రశేఖర్ విజేతలను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మా పాఠశాలలో చదువుతో పాటు పట్ల సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జిల్లా గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా దివాకర్ నాయక్ ఎంపిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా దివాకర్ నాయక్ ఎంపిక చేసినట్లు శివ శంకర్ నాయిక్ (జీ.వీ.యస్.యస్)రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు : సీఐ



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో అక్రమ రవాణా కానీ అక్రమంగాడ్రంక్ చేసిన గాని అక్రమంగా కర్ణాటక తరలించిన క్రిమినల్ కేస్ నమోదు చేస్తామని సీఐ వెంకటరమణ రెండు రోజుల క్రితం పత్రిక ముఖంగా తెలియజేశారు. అయినా కూడా అక్రమంగా డంప్ చేస్తారని సమాచారం అందింది. శనివారం గుమ్మగట్ట మండలం వీరాపురం గ్రామ సరిహద్దుల్లో 6 ట్రాక్టర్ లు ఇసుక డంప్ చేశారనే సమాచారం మేరకు దాడిచేసి పట్టుకోవడం జరిగింది. ఇసుక డంప్ చేసిన వ్యక్తి రాయదుర్గం పట్టణానికి చెందిన అశోక్ అని సమాచారం తెలిసింది. రెవెన్యూ అధికారులతో కలిసి చట్టపరంగా సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఎవరు అక్రమ రవాణా చేయొద్దని హెచ్చరించారు. అలా చేసే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## ఎమ్మెల్యే నిధులతో వాల్మీకి సర్కిల్ అభివృద్ధి...

**హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వాల్మీకి సర్కిల్లో నున్న వాల్మీకి విగ్రహం ఆవరణాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన సొంత నిధులు 50లక్షల రూపాయలు వెచ్చించి, కళ్యాణదుర్గం టౌన్ లో వాల్మీకి సర్కిల్ ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నిర్మాణ పనులు మమ్మురంగా జరుగుతున్నాయి. మహర్షి వాల్మీకి నూతన విగ్రహం ఏర్పాటుతో పాటు సర్కిల్ అభివృద్ధి, హైమస్ లైటింగ్ పనులు పూర్తయితే వాల్మీకి సర్కిల్ కళ్యాణదుర్గం టౌన్ కి తలమానికంగా అవుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చెట్లు ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి

**- సివిల్ జడ్జి బాను**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం సివిల్ జడ్జ భాను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడవి శాఖ అధికారులతో కలిసి సివిల్ జర్జ్ పచ్చని చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో జడ్జి భాను మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మనం చెట్లను బాగా నాటాలని, బాగా నాటడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయి దాని ద్వారా పంటలు బాగా పండుతాయి. పంటలు పండడం ద్వారా రైతులు సంతోషంగా ఉంటారు రైతు సంతోషంగా ఉంటే మొత్తం సమాజం కూడా సంతోషంగా ఉంటుంది. కోర్టు అవడంలో కోర్టు సిబ్బంది అడివి శాఖ అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం పరిశుభ్రతను కాపాడుదాం పచ్చని చెట్లను నాటుదాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ రామచంద్రుడు, సెక్షన్ ఆఫీసర్స్ మల్లికార్జున, బీట్ ఆఫీసర్స్ తిమ్మక్క, నాగేనాయక్, రాజు, అడ్వకేట్స్ దేవేంద్రప్ప, పార్థసారథి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రూప రాజా పీసిఎంఆర్ పాఠశాలలో ఘనంగా దసరా ఉత్సవాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పీ సి ఎం ఆర్ పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకుని దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు దుర్గాదేవి, మహిషాసురుడు, శ్రీరాముడు సీత, రావణాసురుడు వేషధారణలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ భారతదేశంలో హిందువులు జరుపుకొనే అతి పెద్ద పండుగలలో దసరా పండుగకు ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిడిపిఓ ఆధ్వర్యంలో "స్వచ్ఛ్ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర"



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న ఐసిడిఎస్ ఆఫీస్ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని సిడిపిఓ పద్మావతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పౌష్టికాహారాన్ని తల్లి బిడ్డలకు అన్నప్రసన్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కంబదూరు మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, హై స్కూల్ కమిటీ చైర్మన్ భర్త రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, నాగేంద్ర, పర్ల చెడు హనుమంతు సాయి, ప్రవీణ్, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



## మొక్కలు నాటే కార్యక్రమం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌడన్నకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా మండల ప్రజా పరిషత్ అధికారి నేతృత్వంలో మొక్కలు నాటే కార్యక్రమం మరియు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి వారి సన్నిహితులతో కలిసి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం 2025 కార్యక్రమం లో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీ నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంత రాయుడు, పంచాయతీ కన్వీనర్ నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి యోగానంద, సర్పంచ్ గిరిజమ్మ సదానంద గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి..

**- 22వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్..**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### 22వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

22వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఓ ఆనంద్ ను శనివారం కలెక్టరేట్లో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. శ్రీనివాస్ నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాల అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో గిరిజనుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ర్యాలీ




కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి , ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కూడేరు సర్పంచ్ లలితమ్మ తో కలిసి కూడేరు గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్ క్రింద ఎంపీడీవో కుళాయి స్వామి మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ , పిఆర్ జేఈ రమణయ్య , ఏపీఓ పోలేరయ్య , ఈసీ రాజేష్ , పంచాయతీ కార్యదర్శి రమాదేవి, నాయకులు జయ ప్రకాష్ గౌడ్, బాట వెంకటేశ్, బొమ్మయ్య,నారాయణస్వామి, కుమ్మరి గోవిందు , సచివాలయం సిబ్బంది మరియు మహాత్మా గాంధీ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛాంధ్ర లక్ష్యం



కొత్తచెరువు, మేజర్ న్యూస్: ఇంటితో పాటు ఇంటి పరిసరాలను గ్రామ పరిసరాలను కూడా పరిశుభ్రత పాటించి స్వచ్ఛ్ గ్రామంగా తీర్చిదిద్దాలని అదే స్వచ్ఛాంధ్ర లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ అయ్యగారి రజిత అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అయ్యగారి రజిత ఆధ్వర్యంలో కొత్తచెరువు మండలం కె లోచర్ల-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ -మాహ్ మరియు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టపర్తి సిడిపివో జయంతి హాజరయ్యారు. ప్రతి మనిషి మంచి పోషక విలువలు కలిగిన సమతుల ఆహారంతో పాటు శుభ్రతను తప్పని సరిగా పాటించాలి. తినడానికి ముందు తిన్న తరువాత అలాగే మరో విసర్జన తర్వాత శుభ్రంగా చేతులు శుభ్రపరుచుకోవాలి. హ్యాండ్ పద్ధతులు ఎలా పాటించాలో చేసి చూపించి పిల్లలతో గ్రామస్థులతో హ్యాండ్ వాష్ చేయించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గ్రామ ప్రజలతో స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అయ్యగారి రజితతో పాటు మహిళా కార్యదర్శి చెన్నమ్మ బాయి, అంగన్వాడీ కార్యకర్తలు లీలావతి, సుబ్బలక్ష్మి, సుబ్బమ్మ, పార్వతమ్మ,కృష్ణ కుమారి,మల్లమ్మ, శ్రావణి ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశం



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 సాయి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 3 లేదా 4వ శనివారాలలో క్లస్టర్ స్థాయి సమావేశాలు జరగడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలను ఒక్కొక్కటి తెలియజేశారు. ముందుగా గత నెలలో జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్ ఫలితాలను ఉపాధ్యాయులు బేరిజు వేసుకొని వెనుకబడిన విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ వహించి బోధన సాగించాలని అన్నారు. అదేవిధంగా మోడల్ లెసన్ నిర్వహణ ఉపాధ్యాయులందరూ తెలుసుకొని తరగతిలో దానిని ప్రదర్శించాలని తెలిపారు క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీదేవి మాట్లాడుతూ బడి పిల్లలు తరచుగా హాజరుకాని విద్యార్థులు వారి పట్ల ప్రత్యేకమైన చొరవ చూపించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు మరియు టీచర్ హ్యాండ్ బుక్ ఎలా ఉపయోగించాలో ఒక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కరుట్లపల్లి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఆంజనేయులు కమ్మూరు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ శంకర్ రిసోర్స్ పర్సన్లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయించాలి

## - ఎమ్మెల్యేలకు జిల్లా దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మాజీమంత్రి, పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలకు శనివారం నగరంలో జిల్లా దళిత సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆర్డిటి సంస్థ గురించి మాట్లాడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి .. ఎఫ్ సి ఆర్ ఏ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎస్.కె తిరుపాలు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోలూరు బండారు కుల్లాయప్ప ,సోషల్ వర్కర్ ఎం అజయ్ బాబు, ఓబులేసు సురేష్,ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రాచేపల్లి పాండు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నర్సంపల్లి లింగమయ్య, ఎమ్మెస్ ఎఫ్ మంత్రి సుదర్శన్, రామాంజనేయులు, నాగరాజు, ఓబుళపతి, పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ పోషణ కార్యక్రమం



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని 14.15.అంగన్వాడి సెంటర్లలో రాష్ట్రీయ పోషణ కార్యక్రమాన్ని శనివారం రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపివో,నాగమల్లేశ్వరి, సూపర్వైజర్,లీలావతి,లు పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా సిడిపిఓ నాగమల్లేశ్వరి మాట్లాడుతూ..ఆరోగ్య అలవాట్లు అధిక బరువు గురించి బాల్యవివాహాల గురించి తెలియజేశారు. మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని పిల్లలకు జింక్ ఫుడ్ పరిచయం చేయకూడదని తెలియజేశారు.చక్కెర నూనె ఉప్పు మరికొన్ని పదార్థాలను స్వల్ప మోతాదులో తీసుకోవాలని తెలుపుతూ మరిన్ని విషయాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు అంగన్వాడీ కార్యకర్తలు,బి,అరిపా,ఎన్,పి,వెంకటలక్ష్మి, మరియు అంగన్వాడి హెల్పర్లు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మీనుగ ఆనంద్ కనబడుటలేదు

### మిస్సింగ్ కేసుగా నమోదు..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామ నివాసి మీనుగా ఆనంద్ 40 సంవత్సరాలు, గత నాలుగు రోజుల నుండి ఇంటి నుండి 17వ తేదీ బయలుదేరి వెళ్లాడని తిరిగి ఇంతవరకు సొంత ఊరికి గాని బంధువుల గ్రామాలకు గాని తిరిగి రాలేదని వారి బంధువులు భార్య, కూడేరు పోలీస్ స్టేషన్ నందు సిఐ రాజుకు కంప్లైంట్ చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ రాజు విలేకరులు తెలియజేశారు. అతని కలర్ నల్లగా ఉంటాడని, హైట్ 5,5 గా తెలిపారు, ఆచూకీ తెలిసినవారు, 7799668859, 9959656932, 9515529282 ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపవలసిందిగా ఆనంద్ బంధువులు వారి స్నేహితులు కోరుతున్నారు.

## అనంతపురం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించండి..

### కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : నూతన కలెక్టర్ తో ఎమ్మెల్యే మర్యాదపూర్వక భేటీ..పలు అంశాలపై చర్చించుకున్న కలెక్టర్, ఎమ్మెల్యే దగ్గుపాటి.. అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ గా వచ్చిన ఓ.ఆనంద్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ కు వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. జిల్లాకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. అనంతరం నగరంతో పాటు నాలుగు పంచాయితీల పరిధిలోని అంశాల గురించి చర్చించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ సామాజిక, ఆర్థిక, వ్యాపార ఇతర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంకల ప్రొటెక్షన్ వాల్స్, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు వంటి వాటిని కలెక్టర్ కు వివరించారు. అలాగే ప్రస్తుతం డంపింగ్ యార్డ్ లో చెత్తను తొలగించే ప్రక్రియ గురించి కూడా మాట్లాడారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు మీ సహకారం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అందరం కలిసి జిల్లా కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### – రోడ్డు భద్రతపై ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత , ప్రమాదాల పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణాలు కాపాడుకోవడం అవసరమని ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముఖ్య అతిథిగా మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ జె.సునీల్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం లో ఏటా రోడ్డు ప్రమాదాల్లో లక్షకు పైగా ప్రాణాలు కోల్పోతున్నారని, సుమారుగా డెబ్బై వేలకు పైగా క్షతగాత్రులు అవుతున్నారని తెలిపారు.తద్వారా ఎన్నో కుటుంబాల్లో మానసిక క్షోభ మిగులుతుందన్నారు.వాహన దారులు డ్రైవింగ్ లైసెన్సు ఆర్సీ బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ వెంట ఉంచుకోవాలని, హెల్మెంట్ తప్పకుండ ధరించాలని,సీట్ బెల్ట్ తప్పక ధరించాలని సూచించారు. 18 లోపు పిల్లలకు వాహనాన్ని ఇవ్వకుడన్నారు.18 పైబడిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని,మోటార్ సైకిల్ పై ఇద్దరికీ మించి ప్రయాణించరాదన్నారు. ఆటోలో,జీపుల్లో పరిమితికి మించి ప్రయాణించరాదన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.అనంతరం మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలుజరుగుతాయని, దీని ద్వారా కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు.అనంతర విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఏవో. శ్రీనాథ్ , జాతీయ సేవ పథకం అధికారులు జి .ఆనంద్ బాబు,టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు .

## బొలెరో ఢీకొని వృద్ధుడు మృతి



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని పుట్టుగుర్లపల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప శుక్రవారం రాత్రి నడుచుకొని వెళ్తుంటే ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం తగలడంతో పొదల్లోకి ఎగిరిపడ్డాడు. అక్కడికక్కడే మరణించాడు. భార్య సిద్దమ్మ ఫిర్యాదు మేరకు శ్రీరంగ రాజుల పల్లికి చెందిన డ్రైవర్ లక్ష్మీనారాయణ పై కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

## జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన ఏపీ ఎంఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఓ. ఆనంద్ ను శనివారం జిల్లా కలెక్టరేట్లో ఆయన ఛాంబర్ లో ఏపీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి ఆధ్వర్యంలో నాయకులు పుష్ప గుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలు చేయాలని, అంబేద్కర్ గురుకుల పాఠశాలల కొరత సమస్యకు పరిష్కారం చూపాలని,సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు మేస్,కాస్మొటిక్ చార్జెస్ పెంచాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించిన చిరంజీవి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్,సురేంద్ర,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచిత వైద్య శిబిరం

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా శనివారం పశు వులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పశు వైద్యాధికారులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమములో డాక్టర్ పి ప్రేమ్ చంద్ (సంయుక్త సంచాలకులు అనంతపురం) మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధులు మరియు బాహ్యపరాన్న జీవుల వలన పశువులలో కలిగే అనర్థాలను మరియు ప్రస్తుతం పశుసంవర్ధక శాఖలో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి టీకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు ఆ తర్వాత పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పశువులకు 90 శాతం కచ్చితంగా ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం అందుబాటులో ఉందన్నారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పశు వులకు ఉచితంగా వైద్యంతో పాటు పశువులకు కావలసిన ఉచిత మందులను అందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పశువులకు బాహ్య పరాన్న మందును పశువులకు పిచికారి చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ప్రేమ్ (సంయుక్త సంచాలకులు అనంతపురం) డాక్టర్ వెంకటేష్ ( ఈవో డి ఎల్ డి ఓ ) సహాయక



సంచాలకులు డాక్టర్ పద్మనాభం ,సుబ్రహ్మణ్యం పశు వైద్యులు, పి శ్రీనివాసులు జె శ్రీకాంత్,పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ ఇమ్రాన్ భాష, ఏ హెచ్ ఏ లు రామాంజనేయులు ,దామోదర్, రాఘవయ్య ,భవాని ,ఓఎస్ విజయలక్ష్మి, ఎం ఎస్ డి ఎగ్జిక్యూటివ్ నారాయణస్వామి మరియు ,సర్పంచ్ రంగారెడ్డి , మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి మార్పి జెడ్పిటిసి రామచంద్ర స్థానిక టిడిపి నాయకులు జిలాన్, ఓబయ్య, ఎర్రి స్వామి డీలర్, ఎర్రయ్య, రమేష్, ఎర్రి స్వామి పాడి రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రను సామాజిక బాధ్యతగా చేపట్టాలి

### – డిడిఓ జనార్ధన్ రావు జనార్ధన్ రావు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర సాధనను ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా చేపట్టాలని డివిజన్ అభివృద్ధి అధికారి జనార్ధన్ రావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్య క్రమంలో భాగంగా వీధులు, మురుగు కాలువ ల పరిశుభ్రత, పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణానికి, మానవాళికి కలిగే దుష్పరిణామాలు వివరించారు. అడవులు, చెట్ల క్షీణత వలన కలిగే అనర్థాలు, మొక్కల పెంపకం వలన పర్యావరణానికి కలిగే ఉపయోగాలు వివరించారు. ప్రజా సంక్షేమం, ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ రకాల సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉంచడానికి, తమ ఫిర్యాదులను, వినతులు నమోదు చేయడానికి, తక్షణ సహాయం పొందడానికి ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మన మిత్ర మొబైల్ యాప్




విశిష్టతలను ప్రజలకు వివరించి నమోదు చేయించారు. అనం తరం స్థానిక ఐకెపి కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు, ఇంటింటా తిరిగి పరిసరాల పరిశుభ్రత, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గురించి వివరించారు. ఈ సందర్భంగా పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించి మానవహారంగా నిలిచి స్వర్ణాంధ్ర ఆవశ్యకత ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రా యుడు, తాసిల్దార్ నారాయణస్వామి, ఈవోఆర్డి దివాకర్, పంచాయతీ సెక్రటరీ మంజుల దేవి, ఎంఈఓ రమణప్ప. సచివా లయ, మండల కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఋషింగమయ్య స్వామి కొండపై ప్రత్యేక భజన కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రం సమీపంలోని పవిత్రమైన శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి కొండపై పుట్లూరు మండలం మద్దిపల్లి గ్రామస్థులు భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీఋష్యశృంగ మహాముని స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు.శ్రీ అక్కమ్మ గార్ల బావి వద్ద వెలసిన శ్రీ అక్కమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలియజేశారు. కొండపైన వెలసిన ఆ పరమేశ్వరుడికి, ఆంజనేయ స్వాములకు పూజలు నిర్వహించి భజన కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు.



## వాహనమిత్ర దరఖాస్తు గడువు పొడిగించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించాలని ఏఐటీయుసి ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిటిసి వీర్రాజు కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న



ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగకు వాహనమిత్ర పథకం ద్వారా 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని,ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోమని చెప్పినా సర్వర్ సమస్య వలన 50% కూడా ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోలేదని, దరఖాస్తు గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్,సహాయ కార్యదర్శులు రమేష్,నాగేంద్ర,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో దళితుల రణభేరి ధర్నా విజయవంతం చేయండి

### – జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట నాగరాజు...

హిందూపురం మేజర్ న్యూస్:– రాష్ట్రంలో దళితులపై దాడులను నిరసిస్తూ ఈనెల 24 న విజయవాడలో దళితుల రణభేరి కార్యక్రమం ను ఏపీ అధ్యక్షులు బందెల గౌతం కుమార్ అధ్యక్షతన నిర్వహిస్తున్న దళితుల రణభేరి కార్యక్రమం విజయవంతం చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట నాగరాజు ఒక ప్రకటనలో జిల్లా నుంచి ప్రతి గ్రామం నుండి బిఎస్పీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దాడులకు దౌర్జన్యాలకు నిరసనగా ఏర్పాటు చేసిన దళితుల రణభేరి కార్యక్రమానికి తరలిరావాలని ఆయన కోరారు.





## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి
## – డిఎల్డిఓ వెంకట రత్నం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డిఎల్డిఓ వెంకటరత్నం అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులతో బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడే మానవహారం ఏర్పాటు చేశారు. పలువురు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మన పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అనా రోగ్యాలు దరిచేరవని తెలిపారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ తిరుపాల్ నాయక్, ఈవోఆర్డి శకుంతల, సర్పంచ్ పంచరత్న మ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కవిత, కార్య దర్శిలు నరేష్ కుమార్, లోహిత ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు వాదలపల్లి షఫీ, విశ్వ, ఫీల్డ్ అసిస్టెంట్ నరేంద్ర రావు, పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని
## విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు



కదిరి రూరల్, మేజర్ న్యూస్: దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం విద్యుత్ చేసి ఆధ్వర్యంలో కదిరి 132 కె.వి, తనకల్లు 220 కెవి కాంట్రాక్టు ఉద్యోగులు ముత్యాల చెరువు వద్ద ఉన్న సబ్ స్టేషన్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంటాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, విద్యుత్ సంస్థలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీ పిలుపు మేరకు ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మి కులు పెద్దిరాజు, శ్యాం కుమార్, జగదీష్, రుక్మాంగద నందీస్, విశ్వనాథ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా పరిస్థితి ఏంటి!
## తహసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల నిరసన

అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల అధ్యక్షుడు ఎన్ ఈరన్న, ఉపాధ్యక్షుడు దారమాదప్ప, హనుమంతరాయ తదితరులు మాట్లాడుతూ మండలంలో అరకొర వేతనాలతో గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా సేవ చేస్తున్నామని గత ప్రభుత్వంలో కూడా ప్రభుత్వం దృష్టికి మా సమస్యలను తీసుకెళ్లిన ఇంతవరకు తమ సమస్యలు పరిష్కారం కాలేదని వారు తెలియజేశారు. పేస్కేలములు కనీస వేతనం నామినీలను వీఆర్ఏలుగా నియమకం తదితర సమస్యలపై అనేకసార్లు విన్నవించామని వారు తెలిపారు. ప్రస్తుతం కూటమి పర్వతం తమ న్యాయమైన సమస్యలను తీర్చాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని సర్వే డిప్యూటీ తహసిల్దార్ కు వినతిని అందజేశారు.



# పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి

### జూనియర్ సివిల్ జడ్జి పసపల సయ్యద్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కు విరివిగా మొక్కలు నాటాలని జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం మండల న్యాయ సేవాధికారసంస్థ (ఏం ఎల్ ఎస్ సి) ఆధ్వర్యం లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం లో వనమోహెూత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కోర్టు ప్రాంగణం లో జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రధానంగా పచ్చదనం తో ప్రకృతి శోభ ప్రతిబింబిస్తుందన్నారు. వాతావరణం సమతుల్యతను పరిరక్షించడం కోసం విరివిగా మొక్కలు నాటాలన్నారు. పచ్చదనం తోనే ప్రకృతి వికసిస్తుందని తద్వారా విరివిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా జీవించడానికి దోహదం కలుగుతుందన్నారు .. సమస్త జీవరాశులు ప్రకృతి పై ఆధారపడి జీవిస్తున్నాయని అందువల్ల పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతగా స్వీకరించాలని హితవుపలికారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటి ప్రకృతి రక్షణకు పాటుపడదాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి. పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి. న్యాయవాదులు అథావుర్ రహమాన్ లెక్కల యదుభూషణ్ ఇందిర. కోర్టు సూపరింటెండెంట్. బాలాజీ నాయక్. క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ సివిల్ క్లర్క్ జ్యోతిభాయి. అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం

### – వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

మడకశిర, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సిద్ధగిరి గ్రామంలో శనివారం జక్కేపల్లి గ్రామానికి చెందిన నితిన్ రెడ్డి నూతనంగా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. చిన్న వయసులోనే నితిన్ రెడ్డి పార్టీకి కోసం చేస్తున్న కృషి గుర్తించి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారని ఇది ఈ ప్రాంతానికి పార్టీ ఇచ్చిన గుర్తింపుగా అభివర్ణించారు. పార్టీలో గ్రామస్థాయి కార్యకర్త నుండి రాష్ట్రస్థాయి నాయకులు వరకు సమిష్టిగా కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాల పై పోరాడాలన్నారు. అనంతరం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నితిన్ రెడ్డి మాట్లాడుతూ, తనకు ఈ పదవిని ఇచ్చిన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి సర్వదా కృతజ్ఞుడ గా ఉంటానని పార్టీ ప్రతిష్టత తన వంతు శక్తివంతం లేకుండా కృషి చేస్తానని అన్నారు. నాకు ఈ పదవి రావడానికి కారకులైన స్థానిక పార్టీ ఇంచార్జ్ ఈరలక్కప్ప,రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగ రెడ్డి ,రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగా రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గంగాధర్



గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు శేషాద్రి, మేధావుల విభాగ అధ్యక్షుడు శివానంద ప్రచార విభాగం అధ్యక్షులు సికిందర్, మడకశిర పట్టణ పార్టీ అధ్యక్షులు సతీష్,మడకశిర మండల ఉపాధ్యక్షుడు దశనాథ్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ జయరాజ్ కౌన్సిలర్లు శ్రీనివాస్, ఫక్రుద్దీన్ మైనార్టీ నాయకులు వసీం మహిళా విభాగం నాయకులు అంజలి, స్థానిక సర్పంచ్ రంగనాథ్, ఎంపీటీసీ రామచంద్రప్ప కదిరేపల్లి ఎంపీటీసీ నరసింహమూర్తి విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవ రెడ్డి, తిప్పులురి సుధీర్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, తేజేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నాగభూషణ్ రెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం గోవర్ధన్ , మహిళలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నిర్ణయాలన్నీ
## చారిత్రాత్మక తప్పిదాలే!!



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సీఎం చంద్రబాబు నిర్ణయాలన్ని చారిత్రాత్మక తప్పిదాలేనని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకీ హాబీబుల్లా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్ర రాజధానిగా 10 సంవత్సరాలు హైదరాబాదు నగరాన్ని వినియోగించుకొనే హక్కు ఉన్నా ఆ అవకాశాన్ని సీఎం చంద్రబాబు చేజేతులా జారవిడుచుకునే నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో రాజధాని , హైకోర్టు విషయమై శ్రీ బాగ్ ఒడంబడిక ను పక్కన పెట్టి బాబు తీసుకున్న నిర్ణయం, దేశంలో ముస్లింలందరూ విభేదించిన వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని పార్లమెంటులో సమర్థించిన నిర్ణయాలు కూడా తప్పిదాలేనని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో కి తేవాలని 17 మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే దాదాపుగా ఆరు కళాశాలను పూర్తిచేసి నోటికాడికి తెచ్చిన దాన్ని బాబు ప్రభుత్వం వాటి ని నిర్వహించడం చేతకాక ఆ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయుటకు తీసుకొన్న నిర్ణయం దురదృష్టకరం అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం, రాష్ట్ర విభజన నాటినుండి బాబు నిర్ణయాలు అన్ని చారిత్రాత్మక తప్పిదాలుగా ఉన్నాయి, విభజన గాయాలతో సతమతమవుతున్న రాష్ట్రానికి ముఖ్యంగా వెనుకబడ్డ రాయలసీమ విద్యార్థులకు ఈ నిర్ణయం వల్ల తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

## "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిసరాల
## పరిశుభ్రత పాటించాలి

అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం తో పాటు మొక్కలు నాటడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డాక్టర్ యుగంధర్ , డాక్టర్ విష్ణుమూర్తి మలేరియా అధికారి ఓబులు ,డా నరేంద్రరెడ్డి , ఎస్ ఓ మహ్మద్ రఫీ ,హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రమాదవశాత్తు మృతి చెందిన కాకినాడ మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### – ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా చెక్కు అందజేత

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కాకినాడలో బోర్ వెల్స్ లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన మహేష్ కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయ చెక్కును శనివారం నగరంలోని వెంకటరమణ స్వామి బోర్ వెల్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాదు, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ లు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమం వెంకటరమణ స్వామి బోర్వెల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దలవాయి పెద్ద మారెప్ప, వైస్ ప్రెసిడెంట్ దలవాయి వెంకటనారాయణ, సెక్రటరీ కదిరప్ప, జాయింట్ సెక్రెటరీ బెల్లపు కొండ వెంకటేశులు ,ట్రెజరర్లు కుమార్, బాల అంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు భారీ గజమాల, శాలువాతో అసోసియేషన్ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. బోర్వెల్స్ అసోసియేషన్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గత 19 సంవత్సరాలుగా అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందని, ఈ సహాయం కూడా దానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ వడ్డెర్లకు గనుల్లో నాలుగు శాతం రాయితీ కల్పించిందని, భవిష్యత్తులో కూడా వడ్డెర్లకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ వన్నూరు, అంగన్వాడి పార్లమెంట్ అధ్యక్షురాలు దలవాయి రమాదేవి, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, మూర్తి, రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగభూషణం, నలబోలు మధు రాయల్, బోర్వెల్స్ అసోసియేషన్ సభ్యులు కిషోర్,చిన్న వెంకట వెంకటరాముడు, శ్రీనివాసులు, వెంకటేష్, పోల్లన్న, వై రమేష్ , రాము తదితరులు పాల్గొన్నారు.

## 25న గుంటూరులో జరిగే రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి



తలుపుల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన గుంటూరులో జరిగే రణభేరి భారీ ర్యాలీ, బహిరంగ సభ గోడ పత్రికలను శనివారం యుటిఎఫ్ నాయకులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు తలుపుల అధ్యక్షుడు మహబూబ్ బాషా , సీనియర్ నాయకులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రణభేరి ఈనెల 15 నుంచి 19 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు బృందాలుగా చేపట్ట డం జరిగింది. ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఈనెల 25వ తేదీన గుంటూరులో రాష్ట్రస్థాయి రణభేరి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ నాయకులు దామోదర్ రెడ్డి సావిత్రి, కొహినూర్ , రమణ నాయక్, రాజా రమేష్, యోగేశ్వర్ నాయుడు, రామ చంద్ర, గంగరాజు, కపిరాజు మహేశ్వరి , లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా నూతన కలెక్టర్ ఆనంద్ ను శనివారం జిల్లా కలెక్ట్ కార్యాలయంలోని ఆయన చాంబర్ లో జిల్లా గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శిల అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో అసోసియేషన్ తరపున పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 వారికి పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 5 గా ప్రమోషన్లు త్వరగా కల్పించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సానుకూలంగా స్పందిస్తూ ప్రమోషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 అసోసియేషన్ సభ్యులు ఉమేష్, అమృత, చంద్రమౌళి, ఓంప్రకాష్, మల్లికార్జున, నాగభూషణ, ఖయ్యూం, సాదిక్ వలి, రాజేష్ , వసంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల నుండి డెంగ్యూ శాంపిల్స్ మైక్రో బయాలజీ ల్యాబ్‌కు వచ్చేలా చేయాలి..

### జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి ఈ.బి.దేవి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారుల అత్యవసర సమావేశం శనివారము జరిగినది. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తో పాటు జిల్లా మలేరియా అధికారి ఓబులు పాల్గొని పలు ఆదేశాలు ఇచ్చారు ముఖ్యంగ జిల్లా సబ్ యూనిట్ అధికారులందరూ ఆశ, ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు మరియు వైద్యాధికారులతో సమన్వయం చేసుకుంటూ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జ్వరాలను అరికట్టడానికి గ్రామ సచివాలయ మరియు వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో తరచు డెంగీ కేసులు నమోదవుతుండడంతో ఇప్పటినుండి అయినా జాగ్రత్త వహించి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆంటీ లార్వా మరియు దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ మరియు ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అదేవిధంగా జ్వరం బాధితులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపి సత్వరమే అవసరమైన చికిత్స తీసుకునేటట్లు చూడాలని ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఈ బి దేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు తమ ఆసుపత్రులలో జ్వరంతో చేరిన రోగుల నుండి సీరం శాంపిల్స్ సేకరించి డెంగు నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్ష చేయుటకు అనంతపురం వైద్య కళాశాలలోని మైక్రో బయాలజీ లేబరేటరీ కి



తప్పక పంపించాలని చెపుతూ నగరంలోని అన్ని ల్యాబ్ ల టెక్నీషియన్లతో ఒక గ్రూపును తయారు చేసి సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు అదేవిధంగా గుత్తి గుంతకల్ , తాడిపత్రి ఆసుపత్రులలో మ్యాక్ ఎలిసా పరీక్షలు జరిగేటట్లు చూడాలని జిల్లా మలేరియా అధికారి , సబ్ యూనిట్ అధికారులకు ఆదేశించారు జ్వర శాంపుల్స్ పంపని ప్రైవేటు ఆసుపత్రులపై, ల్యాబ్ ల పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, అనంతపురం,గుత్తి, తాడిపత్రి, కళ్యాణదుర్గం,రాయదుర్గం సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్లు రమేష్ శ్రీధర్ మూర్తి,మధు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దు

### – ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన 17 వైద్య కళాశాలలలో 10 వైద్య కళాశాలలను ప్రైవేట్ పబ్లిక్ ఒప్పందం ద్వారా ప్రైవేటికరణను వ్యతిరేకస్తూ, %+ూ%. నంబర్ 590 ను రద్దు చేయాలని (ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్) అనంతపురం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగంది. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి చరణ్ తేజ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఉపన్యాసకులుగా హాజరైన అనంతపురం జిల్లా ఇంచార్జ్ బి. సురేష్ మాట్లాడుతూ గత వారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన కొత్త 17 వైద్య కళాశాలలలో 10 వైద్య కళాశాలలైన పులివెందల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పెనుగొండ, బాపట్ల పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, పార్వతీపురం ప్రైవేట్ పబ్లిక్ ఒప్పందం ద్వారా నడపడానికి గాను జీవో ను అమలు చేసింది. గత వైసిపి ప్రభుత్వంలో ప్రారంభించిన 6 వైద్య కళాశాలలలో 50% సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ కింద అమ్ముకోవడం జరిగింది. నాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీవ్రంగా ఖండించి నేడు పూర్తిస్థాయిలో వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తూ పీ పీ పీ పద్ధతిని అమలు చేస్తోంది. కారణంగా 2,350 కు పైగా మెడికల్ సీట్లను అమ్ముకోవడానికి చర్యలు చేపడుతోంది. నేడు వైద్య విద్యను చదవాలంటే పేద, మధ్యతరగతి ప్రజలకు అందనంత స్థాయికి




చేరిపోయింది. ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో చేరాలంటే కనీసం గా 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఖర్చవుతుంది. నేడు పీ పీ పీ పద్ధతిలో నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించడం అంటే వైద్య విద్యను మరింత వ్యాపారం చేయడమే. వైద్య కళాశాలలకు అనుబంధమైన ఆసుపత్రులలో వైద్యానికి అయ్యే ఖర్చును ప్రైవేటు వారే నిర్ణయిస్తారు. ఒక రకంగాచెప్పాలంటే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ వైద్య కళాశాలలగా కొనసాగించడమే అవుతుంది. కావున నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే పీ పీ పీ పద్ధతిని వెంటనే వెనక్కి తీసుకొని ప్రభుత్వ వైద్య కళాశాల గానే కొనసాగించాలి. అదేవిధంగా జీ ఓ నంబర్ 590 ను రద్దు చేసి ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మహమ్మద్, నగర నాయకులు భవ్య, బాబా అలీ, కార్తీక్,నాని, భవ్య.ఎమ్ పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే పూలకుంట గ్రామంలోని సచివాలయంలో నల్లచెరువు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య ఆదేశాల మేరకు స్వస్థనారి స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఓపిలో 101 మంది చికిత్సలు చేయించుకున్నారు. గర్భవతులు ఏడు మంది, కిశోర బాలికలు 16 మంది పరీక్షలు చేయించుకున్నారు. పలువురి మహిళలు రక్తహీనత పై అవగాహన కల్పించారు.అంగన్వాడీ సిబ్బంది పోషకాహార శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పై కార్యక్రమంలో సర్పంచ్ యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ అలేఖ్య, కల్ప నా, సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ, సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, పిహెచ్ ఎన్ భారతి, సూపర్వైజర్లు సుధా కర్, రెడ్డమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ, ఏఎన్ఎంలు వెంకట రమణమ్మ, గీత, సునీత, లక్ష్మీ నరసింహ, ఎం ఎల్ హెచ్ పి లు సుమలత, తస్లీమ్ భాను, శ్రావణి, శాంతకుమారి, గాయత్రి, మాధురి పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం నియోజకవర్గంలోని 45 మంది లబ్ధిదారులకు 22.21 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పేద ప్రజల సంక్షేమం ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని ఆయన గుర్తు చేశారు. పేద ప్రజల ప్రాణాలు నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ విధానాన్ని పునరుద్ధరించి ప్రజలకు అండగా నిలబడిందన్నారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర ఉంచితిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలి

కదిరి , మేజర్ న్యూస్: సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈఎస్ వెంకటేష్ పై దాడి చేసిన సీసీ రవీంద్ర, అనధికార బుక్ కీపర్ నాగరా జును అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక తాసిల్దార్ కార్యా లయం వద్ద సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 9 2025వ తేదీన బుక్క పట్నం మండలానికి సంబంధించి సంతోషి మాత గ్రూపులో ఎనిమిది లక్షల రూపాయలు అవినీతి జరిగిందని, వెలుగు కార్యాలయంలో ఫిర్యాదు చేసి వస్తున్న సందర్భంగా అక్కడే ఉన్న వెలుగు సీసీ రవీంద్ర, తెలుగుదేశం కార్యకర్త నాగరాజు దాడి చేయడం జరి గిందన్నారు. కానీ ఇంతవరకు ఏ ఒక్కరి పైన చర్యలు తీసుకో లేదన్నారు. అనంతరం కార్యాలయాధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీ య కార్యదర్శి జగన్మోహన్, సభ్యులు రామ్మోహన్, సాంబ శివ, శాంతి బాయి, కృష్ణ నాయక్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## సహజ మరణాలకు రూ.10 లక్షల బీమా వర్తింపు



కదిరి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ సంస్థలో పనిచే స్తున్న ఉద్యోగులు 2025 ఆగస్టు 22 తేదీ నుంచి ఉద్యోగి సహజ మరణం చెందితే కుటుంబాలకు రూ.10 లక్షలు, ప్రమాద మరణాలకు రూ.ఒక కోటి రుపాయలు స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజి క్రింద ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూ రెన్సు తో 2026 ఫిబ్రవరి 21వ తేదీ వరకు ఆర్టీసీ సంస్థ ఒప్పందము చేసుకున్నదని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.రమ ణారెడ్డి తెలిపారు. గతంలో సాధారణ మరణాలకు రూ.5.00 లక్షలు ఇచ్చేవారని, ఈ నూతన 10 లక్షల వలన ఆర్టీసీ బాధిక కుటుంబాలకు ఊరట లభిస్తుందని తెలిపారు. ఉద్యోగి మరణించిన 24 గంటలలోగా అధికా రులకు లిఖితపూర్వ కముగా తెలియజేసి, పరిహారం పొందాలని కోరారు. కావున ఇంక నూ ఆర్టీసీ లో ఎవరైన ప్రభుత్వ పాలసీలోకి మారకపోతే వెంటనే మార్చుకోవాలని కోరా రు. ఆర్టీసీ ఉద్యోగుల కు ఊరట కల్పించే భీమా పథకంను ప్రవేశపెట్టిన మేనేజింగ్ డైరెక్టరు ద్వారకా తిరుమలరావుకి కదిరి డిపో ఎన్.ఎం.యు.ఎ ఉపాధ్యక్షులు ఎన్.వి.రమణ, హరి మోహన్ ధన్యవాదలు తెలిపారు.

## ఎంజిఎం క్రీడా మైదానంలో సిమెంట్ కుర్చీలు ఏర్పాటు



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని రోటరీ క్లబ్ సౌజన్యంతో ఎం.జి.ఎం.క్రీడా మైదానం నందు ఆరోగ్యం కోసం నడిచే పాదచారుల సౌకార్యార్థం మునిసిపల్ చైర్మన్ డి. ఇ. రమేష్ ,మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున్ సహకారం తో పాదచారులు కూర్చొని సేద తీరేందుకు గాను ఐదు సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డి ఎస్ పి మహేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కుర్చీల ఏర్పాటు కు రొటరీ సభ్యులు విద్యుత్ శాఖ విశ్రాంతి ఉద్యోగి నారాయణ, బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగి శివయ్య , రేవురు అరుణ్ కుమార్, పోస్టల్ శ్రీనివాసులు, నంబూరి సుమంత్ లు కుర్చీల కోసం దాతృత్వం వహించారు. ఈ కార్యక్రమం లో రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ ,కార్యదర్శి శ్రీధర్ గౌడ్ లు మాట్లాడుతూ రాబోవు కాలంలో మరిన్ని బల్లలు ఏర్పాటు చేయడానికి మా రోటరీ సభ్యులు ఉత్సాహం తో ముందుకు వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు వరదరాజులు, రంగారావు, ఆదినారాయణ, తిమ్మారెడ్డి, రమేష్, గోపాలకృష్ణ,రాయల్ గోపాల్, వెంకట్ రమణ, బద్రీనాథ్,ఆనంద్,విజయ్ కుమార్,గిరిధర్,శివ ప్రసాద్,విద్య పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కార్యక్రమం



అనంతపురం మేజర్ న్యూస్: రాప్తాడు మండలం పాలచర్ల గ్రామంలో యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఎస్సీ సెల్ కన్వీనర్ పాలచర్ల ముత్యాలప్ప మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం రైతుల కోసం యూరియా పంపిణీ చేసింది, ప్రతి గ్రామంలోనూ యూరియాని రైతులుకు అందించే ఏర్పాటు చేసిందనీ అందులో భాగంగానే పాలచర్ల గ్రామంలో 140 బ్యాగులు రావడం జరిగింది ఒక్కొక్క బ్యాగు 280, రూపాయల ప్రకారం రైతులకి అందించడం జరిగిందన్నారు రైతుల సంక్షేమమే ప్రభుత్వ దేయమని అన్నారు. అదేవిధంగా గ్రామ అధికారుల సమక్షంలో సచివాలయంలో మొక్కలు నాటి కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు గవ్వల నరేష్, రాప్తాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలచర్ల ముత్యాలప్ప టిడిపి, ఇండస్టైంట్ పవన్, వడ్డే గోపాల్, డీలరు రామ్మోహన్ రెడ్డి, గంజి రాము, వడ్డే గోవిందు, గొల్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మదిలో ఉన్నా... మరిచిపోతున్నారు

**- 21న అంతర్జాతీయ అల్జీమర్స్ దినోత్సవం**

**- డా. పి. కార్తీక్ రెడ్డి, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, కిమ్స్ సవీర, అనంతపురం.**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అల్జీమర్స్ మెదడులో కణాలు చనిపోతుండటం వల్ల వచ్చే నాడీ సంబంధిత వ్యాధి. దీనివల్ల జ్ఞాపకశక్తి, ఆలోచన సామర్థ్యం దెబ్బదింటాయి. ఇటీవలి సంఘటనలు, విషయాలను మరచిపోవటంతో మొదలై క్రమంగా పెరిగి చివరకు వ్యక్తి తనెవరో తెలియని స్థాయికి ఈ మతిమరపు విస్తరిస్తుంది. అల్జీమర్స్ ఎక్కువగా వయసు పైబడుతున్న వారిలో కనిపించే వ్యాధి. కానీ ఇప్పుడు యుక్త వయసులో కూడా ప్రభావం చూపుతోంది. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం దీని ప్రధాన లక్షణం. పరిచయస్తులు ఎదురుగా ఉన్నప్పటికీ, వారిని గుర్తుపట్టలేని స్థితి. అలాగే, కొన్ని క్షణాల క్రితమే తమ చేతిలోని వస్తువును ఎక్కడ పెట్టారో కూడా గుర్తు రాని పరిస్థితి. ఈవేళ ప్రపంచంలో ఎంతోమంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ అల్జీమర్స్‌కీ, ఒత్తిడికీ అవినాభావ సంబంధముంది. అల్జీమర్ ఏ వయసులోనైన రావచ్చు. చాలామంది వయసు మళ్ళిన వారిలో ఉన్న ఆలోచన ఏమిటంటే, ఈ వ్యాధి మన జీవితాన్ని తలకిందులు చేస్తుందని. వృద్ధాప్యంలో మతిమరుపు వచ్చిందంటే తమకు ఆల్జీమర్స్ వ్యాధి వచ్చిందేమోనని భయపడతారు. నిజానికి మతిమరుపులన్నీ అల్జీమర్స్ వ్యాధికి దారి తీయవు. సంబంధిత విషయంపై ఆసక్తిలేకపోయినా మతిమరుపు రావచ్చు. మతిమరపునకు చాలా కారణాలు దోహదం చేస్తాయి. ఉదాహరణకు పక్షవాతం, మెదడులో గడ్డలు, రక్తస్రావం వంటివి. అయితే రోగికి వచ్చిన మతిమరుపు అన్నది అల్జీమర్ కారణంగానేనని నిర్ధారణ చేయడం ఒకింత కష్టమైన పనే. దీనికి సిటి స్కాన్, ఎంఆర్ఐ (బ్రెయిన్)వంటి పరీక్షలు దోహదపడుతాయి. ఇందులో మెదడు కుచించుకుపోయినట్లుగా కనిపించడాన్ని బట్టి అల్జీమర్స్‌గా గుర్తించవచ్చు. వ్యాధి మొదటి స్టేజీలో ఉన్నప్పుడే గుర్తించి వారికి ఆటలు, సోషల్ యాక్టివిటీస్ చేయించాలి. మంచి పోషకహారాన్ని అందిస్తే కొంత మేర మార్పు చేయవచ్చు. పక్షవాతాన్ని డయాబెటిస్‌ను నివారించడానికి అనుసరించే సాధారణ జీవనశైలి సూచనలే అల్జీమర్స్‌ను నివారిస్తాయి. వ్యాయామంతో 70-80 ఏళ్ల వయస్సు వచ్చినా సరే ఉల్లాసంగా ఉండొచ్చు. వారానికి 5 సార్లు 20 నుంచి 40 నిముషాలు నడిచేవాళ్లు చాలా ఆరోగ్యంగా ఉంటారు. పొగ, మద్యం తాగడం పూర్తిగా మానివేయాలి. ఎక్కువగా పండ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలు మెదడుకు చురుకుదనాన్ని ఇస్తాయి. బ్లూ బెర్రీలు జ్ఞాపకశక్తిని పెంచడంతో బాటు ఇందులోని యాంటీఆక్సిడెంట్లు మెదడుకు సరిగా రక్తం సరఫరా అయ్యేలా చేసి చురుగ్గా పని చేసేలా చేస్తాయి. సాల్మన్ చేపలు - ఇందులోని ఒమెగా ఫ్యాట్స్ బ్రైస్ పవర్ పెంచి అల్జీమర్ వ్యాధి రాకుండా నివారిస్తాయి. అవిసె గింజలు: ఏయల్ఏ అనే ఆరోగ్యకరమైన కొవ్వులు సెన్సరీ సందేశాలను మెదడుకు చేర్చి మెదడుకు పదును పెడతాయి. కాఫీ-కెఫీన్‌ను మితంగా తీసుకుంటే మతిమరుపును పోగొట్టి అల్జీమర్ వ్యాధి రాకుండా చేయడమే కాక అందులోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడును చురుకుగా పనిచేసేలా చేస్తాయి. నట్స్ - వేరుశనగ గింజలు, ఆక్రోట్, బాదం లాంటి నట్స్ నిద్రలేమిని పోగొట్టి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఏపిల్ జ్యూస్ "జ్ఞాపక రసాయనం" అసిటిల్కోలిన్ ఉత్పత్తిని పెంచుతుంది. చాకొలెట్ చాలా రుచికరమైన బ్రెయిన్ ఫుడ్. ముదురు రంగులోని చాకోట్‌లోని యాంటీఆక్సిడెంట్లు ఏకాగ్రతని, అవగాహనా శక్తిని పెంచి విద్యార్థులలో స్పందన, గ్రాహ్యక శక్తిని కూడా పెంచుతుంది

## కొడపగానిపల్లెలో ఘనంగా స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండలం కొడపగానిపల్లి గ్రామంలో స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంను శనివారం స్వచ్ఛభారత్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు నెలలో మూడో శనివారంను స్వచ్ఛంద్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా కొడపగానిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం స్వచ్ఛభారత్ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వీధులలోకి చెత్తాచెదారం, మురుగునీటిని వదలరాదని తెలియజేశారు. భోజనానికి ముందు, తర్వాత చేతులను పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం బుక్కపట్నం డిఈ గంగాధర్, గ్రామ సర్పంచ్ దంపతులచే సచివాలయ పరిసరాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సాయినాథ్, రెడ్డమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబులేసు, రూరల్ ఇంటిగ్రేటెడ్ అండ్ సోషల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు నారాయణరెడ్డి, స్వచ్ఛభారత్ డిస్టిక్ కన్సల్టెంట్ శ్రీనివాసులు, స్వచ్ఛభారత్ ఎంఆర్పి రామాంజనేయులు, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంపీడీవో నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా యూరియా పంపిణీ

**- సింగల్ విండో అధ్యక్షుడు గణేష్**

అమరాపురం మేజర్ న్యూస్ సెప్టెంబర్ 20: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు శనివారం 12.6 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని ఇందులో భాగంగా సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో 280 బ్యాగులు రైతులకు సజావుగా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ అమరాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అవసరం మేర యూరియా నిరంతరంగా పంపిణీ చేస్తామని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము అన్ని రైతు సేవ కేంద్రాలకు కచ్చితంగా యూరియా పంపిణీ చేస్తాము రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన రైతులు మాత్రమే యూరియా వాడండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జై కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, బి ఎస్ నాగరాజు, నిరంజన్, మారుతి ప్రసాద్, నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్, కో కన్వీనర్ చెన్నప్ప, మంజు తారక్, సీఈఓ మంజునాథ్, ఏపీఎంసీ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ పంచాయతీ కన్వీనర్ చెన్న బసప్ప, కాచి కుంట మంజునాథ్, మధ్యాహ్నా భోజన ఏజెన్సీ నిర్వాహకులు యోగానంద, తిమ్మప్ప, దేవరాజు, రాకేష్ , రైతులు పాల్గొన్నారు.

